ప్రజాశక్తి

బుధవారం 14 డిసెంబర్ 2022 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

మాండూస్ తాకిడికి లబోదిబో

- పెరుగుతున్న పంట నష్టం
- 30 వేల ఎకరాల్లో దెబ్బతిన్న వరి
- అధికారుల ప్రాథమిక అంచనా?

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

మాండూస్ తుపాను తాకిడి వల్ల పంట నష్టం క్రమంగా పెరుగుతోంది. అధికారులు రూపొందించిన ప్రాథమిక అంచనాల ప్రకారం గుంటూరు జిల్లాలో దాదాపు 30 వేల ఎకరాల్లో వరి పంటకు నష్టం వాటిల్లింది. ఇదింకా పెరగవచ్చని భావిస్తున్నారు. అధికార యంత్రాంగం అప్రమత్తం చేయకపోవడంతో మాండూస్ ప్రభావం జిల్లాపై పెద్దగా ఉండదని రైతులు భావించారు. దీంతో హడావుడిగా కోత మిషన్లలో కోసి పొలంలోనే ఓదెలుగా వేశారు. శని, ఆదివారాల్లో వర్షాలతో పొలంలో నీరు నిలిచి నష్టం ఎక్కువగా జరిగింది. తెనాలి, పొన్నూరు, మంగళగిరి, ప్రత్తిపాడు నియోజకవర్గాల పరిధిలో 9 మండలాల పరిధిలో వివిధ గ్రామాల్లో పొలాల్లో ఆరబోసిన, తడిసిన, మొలకెత్తిన ధాన్యం నిల్వలు కన్పిస్తున్నాయి. పొలాల్లో కోసిన వరి ఒదెలు తడిసి రైతులు లబోదిబో మంటున్నారు.

వర్షపు నీటిని పొలాల నుండి బయటకు పంపేందుకు రైతులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. తెనాలి మండలం హాఫ్‌పేటలో పొలాల్లో నీరు బయటకు వెళ్లక రైతులు ఇబ్బంది పడ్డారు. కొలకలూరు-కాజీపేట ▶ 2లో

మిర్చిని తుడిచేస్తున్న తుపాను

ఎకరాకు రూ.50 వేల వరకూ నష్టం - మొక్క ఉరకెత్తడం, తెగుళ్ల బెడద

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

తుపాను నేపథ్యంలో వర్షాల కారణంగా మిర్చి మొక్కలు ఉరకెత్తుతూ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. గతేడాది తామర పురుగు ఆశించి పంటంతా తూడిచిపెట్టుకుపోగా 20 రోజులుగా మళ్లీ పురుగు పీడిస్తోంది. నివారణ కోసం రైతులు నానా తంటాలు పడుతున్న క్రమంలో తుపాను పట్టుకుంది. వర్షాలతో పురుగు ఉధృతి మరింతగా పెరుతుందని, పచ్చదోమ వేరుకుళ్లు తెగుళ్లు ఆశిస్తాయని రైతులు వాపోతున్నారు. మరోవైపు పొలంలో నీరు నిలిచి మొక్కలూ ఉరకెత్తుతున్నాయి.

పల్నాడు జిల్లా వ్యాప్తంగా 1.50 లక్షల ఎకరాలకు పైగా మిర్చి సాగైంది. చిలకలూరిపేట, నాదెండ్ల, యడ్లపాడు, ముప్పాళ్ల, నరసరావుపేట, బొల్లాపల్లి, నూజెండ్ల, వినుకొండ, అచ్చంపేట తదితర ప్రాంతాల్లో అధికంగా సాగులో ఉన్న పైరంతా వర్షాలకు దెబ్బతింది. సెప్టెంబర్, అక్టోబర్‌లో సాగైన పైరుకు సంబంధించి పంట చేతికొచ్చే సమయంలో వర్షాలు చుట్టుముట్టాయి. ఇప్పటికే రైతులు ఎకరాకు రూ.60-70 వేలు పెట్టుబడి పెట్టారు. తాము ఇంత నష్టపోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదనకు గురవుతున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరుతున్నారు. ఇదిలా ఉండగా వర్షాలకు పంట నష్టపోకుండా మిర్చిలో యాజమాన్య పద్ధతులు పాటించాలని జిల్లా ఉద్యాన శాఖాధికారి బెన్ని సూచించారు. వేరుకుళ్లు, కాయకుళ్లు, తెగులు/కొమ్మఎండు, ఆకుమచ్చ తెగులు తదితరాలు ఆధించకుండా నిర్దిష్ట చర్యలు తీసుకోవాలని చెప్పారు.

కొలకలూరులో పొలాలను పరిశీలిస్తున్న కలెక్టర్ వేణుగోపాలరెడ్డి

హాఫ్‌పేటలో ట్రాక్టర్‌పై పొలాలకు వెళుతున్న కలెక్టర్

పంటంతా కొంటాం..

- రైతులు అధైర్య పడొద్దు, దళారుల చేతిలో మోసపోవద్దు
- దెబ్బతిన్న పంటలను పరిశీలించిన గుంటూరు జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-తెనాలి, మంగళగిరి

భారీ వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతులు అధైర్య పడొద్దని, ధాన్యం మొత్తం ప్రభుత్వమే కొంటుందని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి అన్నారు. వర్షాలకు పంటలు దెబ్బతిన్న ప్రాంతాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. తెనాలి మండలం హాఫ్‌పేట చేరుకున్న కలెక్టర్ పొలాల్లోకి వెళ్లేందుకు వీల్లేకపోవడంతో రైతులు ట్రాక్టర్‌పై ఆయన్ను తీసుకెళ్లారు. కొలకలూరు ప్రాంతంలోనూ నీట మునిగిన వరి కంకులను కలెక్టర్‌కు రైతులు చూపి తమ ఆవేదనను వివరించారు. పెదకాకాని మండలంలోని తక్కెళ్లపాడు, ఉప్పలపాడు, వెంకటకృష్ణాపురం గ్రామాల్లో దెబ్బతిన్న పొలాలనూ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దళారులను నమ్మి తక్కువ ధరకు పంటను అమ్మొద్దని, చివరి గింజ వరకూ ప్రభుత్వమే కొంటుందని భరోసానిచ్చారు. ప్రస్తుతం కళ్లాల్లో సిద్ధంగా ఉన్న ధాన్యాన్ని వెంటనే కొంటామన్నారు. పంట నష్టాన్ని అధికారులు రెండ్రోజుల్లో అంచనా వేస్తారని, వివరాలను ప్రభుత్వానికి నివేదించి సాయం అందించేలా చూస్తామని చెప్పారు. రబీ సాగుకు సబ్సిడీపై విత్తనాలు అందిస్తామన్నారు. వ్యవసాయాధికారులు, సివిల్ సప్లయిస్ అధికారులకు పలు సూచనలు చేశారు. పరిశీలనలో తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా వ్యవసాయాధికారి ఎన్.వెంకటేశ్వర్లు, ఎడిఎలు ఎ.వెంకటరావు, జి.శ్రీనివాసరావు, తెనాలి, పెదకాకాని ఏవోలు జి.ప్రేమ్‌సాగర్, పి.సంధ్యారాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నష్టపరిహారం కోసం ఆందోళన

ప్రజాశక్తి - పెదనందిపాడు

తుపాను వల్ల పంటలు దెబ్బతిన్న నేపథ్యంలో బాధిత రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ మండల కేంద్రమైన పెదనందిపాడులోని పాతబస్టాండ్ సెంటర్‌లో రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు మాట్లాడుతూ వర్షాల వల్ల కాకుమాను, పెదనందిపాడు మండలాల్లో పత్తి, శనగ, పొగాకు, వరి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. శనగ, పొగాకు పంటలకు ఎకరానికి రూ.30-40 వేల వరకూ రైతులు పెట్టుబడి పెట్టారని తెలిపారు. వర్షాలకు పత్తి దెబ్బతినగా దిగుబడీ తగ్గే అవకాశం ఉందన్నారు. అధికారులు సత్వరమే నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించాలని, అందరికీ పరిహారం ఇప్పించాలని కోరారు. మొక్కజొన్న, శనగ పంటలు ▶ 2లో

పెదనందిపాడులో ఆందోళన చేస్తున్న రైతు సంఘం.. తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

8 లో

జానపద నృత్య ప్రదర్శనకు వచ్చిన విద్యార్థులు

బాలోత్సవంలో భళా బాలలు

ఉత్సాహంగా నైపుణ్యాల ప్రదర్శన - చిన్నారుల కేరింతలతో కెఎల్‌యులో పండగ వాతావరణం



మాట్లాడుతున్న బాలోత్సవ రాష్ట్ర సమన్వయ కన్వీనర్ పిన్నమనేని మురళీకృష్ణ

పిచ్చిమొక్కల తొలగింపు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

పట్టణంలోని 38వ వార్డులోని పోలిరెడ్డిపాలెం మొదటి బజారులో రహదారి అధ్వానంగా ఉందని, పిచ్చి మొక్కలు పెరిగి పాములు ఇళ్లల్లోకి వస్తున్నాయని మున్సిపల్ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని కౌన్సిలర్ జె.సుజాత విమర్శించారు. ఈ నేపథ్యంలో తానే తన సొంత ఖర్చులతో రహదారిని మంగళవారం శుభ్రం చేయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జె.వినాయకరావు, ఎ.భూలక్ష్మి, నాగూర్ మీరావలి, ఆర్.దుర్గనాయక్, కె.వెంకట్రావు, త్రివేణి పాల్గొన్నారు.

10,14 వార్డుల్లో డ్రైయినేజీ నిర్మాణాలకు శంకుస్థాపన

పజాశక్తి-చిలకలూరిపేట

పట్టణంలోని 10,14 వార్డుల్లో డ్రెయినేజి నిర్మాణాలకు మంగళవారం మున్సిపల్ చైర్మన్ రఫాని శంకుస్థాన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి రజనీ సహకారంతో పట్టణంలో పూర్తి స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్య క్రమంలో ము న్సిపల్ కమిషనర్ సిహెచ్.గోవిందరావు, 10వ వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి,మున్సిపల్ ఏఈ. సయ్యద్ బషీర్, పఠాన్. మస్తాన్వలి, షేక్ ఖయ్యూం, షేక్ అబ్దుల్ ఘని, సయ్యద్ అబ్దుల్లా, షేక్ వలి, పఠాన్ హనీఫ్, అల్లూరి శ్రీను,షేక్ జాన్ సైదా,షేక్ వంకాయలపాటి మౌలాలి,మాజీ వైస్ చైర్మన్ వేట పాలెం సుభాని, వైసీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

రేపు 75 ఏళ్లు నిండిన పెన్షనర్లకు సన్మానం

ప్రజాశక్తి - వినుకొండ

ఆల్ ఇండియా పెన్షనర్ల డే, 15వ వార్షిక సమావేశం సందర్భంగా గురువారం వినుకొండ విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో నియోజకవర్గంలోని 75ఏళ్లు నిండిన పెన్షనర్లకు శాలువా , మెమెంటోలతో ఆత్మీయ సన్మాన కార్యక్రమం జరుగుతుందని పెన్షనర్ల సంఘ పెద్దలు కాళ్ల కృష్ణమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.కార్యక్రమంలో ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. కనుక నియోజకవర్గంలోని పెన్షనర్లు అందరూ గురువారం విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో తప్పక హాజరు కావాల్సిందిగా కోరారు.

ఘనంగా పెన్షనర్స్ డే

ప్రజాశక్తి- చిలకలూరిపేట

ఈనెల 17వ తారీఖున పెన్షనర్స్ డేని ఘనంగా నిర్వహిస్తున్నట్లు గవర్న మెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు లంకా ఆదినారాయణ రెడ్డి తెలిపారు. మంగళవారం మున్సిపల్ ఆఫీసు రోడ్లో ఉన్న ఫంక్షన్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 75 ఏళ్లు నిండిన పెన్షనర్కు సన్మాన కార్య క్రమం ఉంటుందని, కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె. మురళీధర్ రావు, చుక్కా విన్సెంట్ పాలు, బిట్రా నాగేశ్వరరావు, గుదే వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రత్యక్ష బోధనతో ఉత్తమ విద్య

ప్రజాశక్తి-ముప్పాళ్ల

విద్యార్థులకు ప్రత్యక్ష బోధన అనుభవాలతో ఉత్తమ విద్యను అభ్యసింప చేయవచ్చని ముప్పాళ్ల జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్ఎమ్ వి.పార్వతి అన్నారు. లెర్నెట్ స్కిల్స్ సంస్థ సహకారంతో మంగళవారం 9,10తరగతుల పాఠశాల విద్యార్థులు ఒకేషనల్ ఎలక్ట్రానిక్స్ విద్యలో భాగంగా ముప్పాళ్ల జిబిసి కెనాల్ వద్ద గల రాయలసీమ పవర్ ప్లాంటును సందర్శించారు. ఈ సందర్భంగా పవర్ ప్లాంటులో టార్బైన్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి అయ్యే ఎలక్ట్రానిక్ మెషీన్ పనిచేసే విధానం,1000 కెవి హెవీ ట్రాన్స్‌ఫార్మర్స్,సెన్సార్స్, పవర్ స్టోరింగ్ బ్యాటరీల పనితీరును విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ టీచర్ దయామణి, అనిత, నిర్మలరాణి, సదానంద బాబు, నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

అవగాహన కల్పిస్తున్న రాంబాబు కళాజాత బృందం

ప్రజాశక్తి-మాచర్ల

ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కో-ఆర్డినేటర్ బాబురావు సూచించారు. మండల పరిధిలోని జమ్మలమడకలో సైబర్ నేరాల గురించి రాంబాబు కళాజాత బృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం రైతు భరోసా కేంద్రం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ ప్రజలు తమ బ్యాంక్ ఖాతాకు సెల్ నంబరును జత చేసుకోవాలన్నారు. దీంతో జరిగే లావాదేవిలన్ని సెల్‌ఫోన్‌కు సమాచారం వస్తుందన్నారు. బ్యాంక్ మేనేజర్ అని, ఇతర అధికారుల మని ఇలా ఎవరు ఫోను చేసి మీ బ్యాంక్ ఖాతా, ఆధార్‌కు చెందిన సమాచారం అడిగితే ఇవ్వకూడదన్నారు. సెల్ ఫోన్‌కు వచ్చే ఓటిపిలను ఇతరులకు చెప్పవొద్దన్నారు. అలా ఇస్తే వెంటనే మీకు తెలియకుండానే మీ ఖాతాలో నగదును సైబర్ నేరగాళ్ళు మాయం చేస్తారని తెలిపారు. ఇటువంటి సందర్భంలో వెంటనే మోసపోయిన ఖాతాదారులు 1930కి సమాచారం ఇచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రతినిధులు సీతారావమ్మ, నాగలక్ష్మి, కళాకారుల టీమ్ లీడర్ మాగులూరి రాంబాబు, పులిమెల భాస్కరరావు, ఎలకపాటి శ్రీనివాసరావు, రమణరావు, శ్రీను, పున్నయ్య, నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం కోసం ఆందోళన

(మొదటి పేజీ తరువాయి)

పూర్తిగా దెబ్బతిన్న రైతులకు మళ్లీ సాగు కోసం విత్తనాలను ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాకుమాను మండలంలో కోత దశలో, ఓదెల మీద ఉన్న వరి మొలకెత్తే అవకాశం ఉందని, నూర్పిడి చేసిన ధాన్యం కళ్లాల్లోనే తడిసి నాణ్యత దెబ్బతిందని తెలిపారు. ఈ పంట మొత్తాన్ని రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం మద్దతు ధరకు కొనాలని డిమాండ్ చేశారు. కేరళలో మాదిరి వరికి క్వింటాళ్‌కు రూ.వెయ్యి బోనస్ ఇవ్వాలని కోరారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి వినతిపత్రం ఇచ్చారు. సిఐటియు నాయకులు కె.నాగేశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి డి.రమేష్‌బాబు, కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.శివనాగేశ్వరరావు, రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎం.వెంకటేశ్వర్లు, కె.వెంకటశివరావు, నాయకులు జె.రామారావు, సిహెచ్.యానాదులు, డి.శ్రీను, ఎం.రమణ, సిహెచ్ శివకృష్ణ, డి.భువనేశ్వరి పాల్గొన్నారు.

మాండూస్ తాకిడికి లబోదిబో

(మొదటి పేజీ తరువాయి)

డ్రెయిన్ పూడిక తీయకపోవడం వల్ల కాల్వల్లో నీరు, తూడాకు పెరుకుపోయింది. నీటి పారుదల శాఖ అధికారులు కొంత కాలంగా కాల్వల పరిస్థితిని పట్టించుకోకపోవడం వల్ల ఇప్పుడు రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

గత అక్టోబరులో కురిసిన అకాల వర్షాలను సైతం తట్టుకుని నిలబడ్డ వరి పంట మాండూస్ తుపాను తాకిడి నుంచి తప్పించుకోలేకపోయింది. జిల్లాలో 1.69 లక్షల ఎకరాల్లో వరి, 83 వేల ఎకరాల్లో పత్తి, 41 వేల ఎకరాల్లో మిర్చి సాగు చేశారు. డెల్టాలో వరి సాగు చేసిన వారికి కంటిపై కునుకు కరువైంది. పెదకాకాని మండలం తక్కెళ్ళపాడులో వల్లభాపురపు జోజప్ప అనే రైతు తన 12 ఎకరాల్లో వరి సాగు చేశారు. పండించి, అమ్మకానికి సిద్ధంగా ఉన్న ధాన్యం వర్షంతో మొలక వచ్చిందని వాపోయారు. కొంత మంది రైతులు నూర్పిడి చేసి ధాన్యం ఆరబెట్టుకోగా వర్షాలకు తడిసి దెబ్బతింది. తెనాలి మండలం కొలకలూరులో పొలాల నుండి పంటను తరలించేందుకు రోడ్డు సౌకర్యం లేక రైతులు అల్లాడుతున్నారు. డెల్టా పరిధిలో వరి పైరు తుపాను తాకిడికి నేలవాలటం, కంకులు కింద పడటం కన్పిస్తున్నాయి. అయితే తడిసిన వరి కంకుల పైన ఉప్పు నీటి ద్రావణాన్ని పిచికారి చేయాలని అధికారులు చెబుతున్నారు.

రబీలో సాగు చేసిన జొన్న, మొక్కజొన్న, పెసర, మినుము పైర్లు ప్రాథమిక దశలోనే దెబ్బతిన్నాయి. ప్రధానంగా మొక్కజొన్న సాగు చేసిన రైతులు ఎకరాకు రూ.5 నుంచి రూ.8 వేల వరకు నష్టపోయారు. రెండోపంటగా మొక్కజొన్న సాగు చేయడానికి విత్తనాలకు రూ.3 వేలు, కూలీలకు రూ.3 వేలు, పొలంలో రంధ్రాలు వేసి విత్తనాలు రూ.2 వేలు ఖర్చుచేశారు. మొక్క రాగానే భారీవర్షం కురవడం వల్ల డెల్టాలోని వివిధ గ్రామాల్లో రైతులు భారీగా నష్టపోయారు. ఈ మొక్కల స్థానంలో మళ్లీ విత్తనాలు వేయాలంటే ఎకరాకు రూ.8 వేల వరకు వెచ్చించాల్సి వస్తుందని రైతులు చెబుతున్నారు. అంతేకాకుండా మరో తుపాను వస్తుందన్న సమాచారంతో రబీసాగుకు రైతులు ఆచితూచి అడుగులు వేస్తున్నారు. ఆలస్యంగా సాగు చేస్తే మొక్కజొన్న దిగుబడి కూడా తగ్గుతుందని రైతులు వాపోతున్నారు.

ఉమ్మడి జిల్లా బ్యాడ్మింటన్ జట్లు ఎంపిక

ప్రజాశక్తి - వినుకొండ:అండర్ 14,అండర్ 17 గుంటూరు ఉమ్మడి జిల్లా బ్యాడ్మింటన్ జట్లు ఎంపికలు వినుకొండలోని గుడ్ షెఫర్డ్ స్కూల్ ఇండోర్ స్టేడియంలో మంగళవారం నిర్వహించారు. మండల ఎంఈఓ జఫ్రోల్లా ఖాన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి క్రీడోత్సవాన్ని ప్రారంభించి మాట్లాడారు. బ్యాడ్మింటన్ క్రీడ పట్టణాలకి పరిమితమై ఉండేదని గ్రామాల్లో ఆడుకునే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని మన ప్రాంతంలో గుడ్ షపర్డ్ యాజమాన్యం ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేసి ఆడుకునే అవకాశాన్ని కల్పించినందుకు వారిని అభినందించారు. గుడ్ షెఫర్డ్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ జి ఇన్నా రెడ్డి మాట్లాడుతూ చదువు ఎంత ముఖ్యమో ఆటలు కూడా అంతే ముఖ్యమైన తెలియజేశారు. స్కూల్ ప్రిన్సిపాల్ జి సునీత క్రీడాకారులును ఉదేశించి మాట్లాడుతూ క్రీడలు ఆడేవారికి ఆత్మస్థైర్యం మెండుగా ఉంటుందని దేనినైనా చేయగలను అనే నమ్మకం ఉంటుందని తెలియజేశారు . ఈ క్రీడా కార్యక్రమానికి ఆర్గనైజింగ్ సెక్రటరీగా సిహెచ్ కోటేశ్వరరావు వ్యవహరించారు. జిల్లా జట్టు ఎంపికలకు రెండు విభాగాలలో బాలికలు 30 మంది, బాలురు 40 మంది పాల్గొన్నారు. అండర్ 14 క్యాటగిరిలో జిల్లా జట్టుకి ఐదుగురిని, అదే విధంగా అండర్ 17 క్యాటగిరీలో కూడా ఐదుగురిని సెలెక్ట్ చేస్తామని తెలియజేశారు. వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపిస్తామని తెలియజేశారు. సెలక్షన్ కమిటీగా షేక్ ఖాదర్ మస్తాన్,శ్రీకాంత్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో బి శ్రీనివాసరావు , అనురాధ, స్వర్ణరాజు, ఎస్ కే బాజీ, రాజేష్ ,రాధాకృష్ణ, పి శ్రీనివాసరావు, సుబ్బారావు, సుబ్రహ్మణ్యంలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ వ్యాఖ్యలకు ఖండన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి: రాజధాని రైతుల విషయంలో ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వర ప్రసాద్ చేసిన వ్యాఖ్యలను టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిది పిల్లి మాణిక్యరావు ఖండించారు. టిడిపి జిల్లా కార్యాలయంలో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజధాని కోసం రైతులు అనేక ఉద్యమాలు, పాదయాత్రలు చేస్తున్నారని అయితే రైతులు ప్రత్యామ్నాయం ఆలోచించుకుంటే ముఖ్యమంత్రితో మాట్లాడతానని ఉచిత సలహాలు ఇవ్వడం తగదన్నారు. అమరావతిలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు చంద్రబాబు ప్రయత్నిస్తే దానిని తొలగించడం రాజ్యాంగ నిర్మాతను అవమానించడం కాదా అని ప్రశ్నించారు.రాజ్యాంగ వ్యతిరేక వ్యాఖ్యలకు పాల్పడిన డొక్కా వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో టిడిపి నాయకులు శాఖమూరి చిన్నా, దొడ్డపనేని రాజేంద్ర పాల్గొన్నారు.

భూ-సర్వేలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్షేత్రస్థాయి భూ రికార్డుల శుద్దీకరణ (ఫీల్డ్ లెవల్ ప్యూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్) కార్యక్రమాన్ని రైతులు, భూ యజమానులు సద్వినియోగం చేసుకోవాలని మంగళగిరి తహశీల్దార్ జివి రాంప్రసాద్ సూచించారు. జనవరి ఒకటి నుంచి అమలు కానున్న క్షేత్రస్థాయి భూ రికార్డుల శుద్ధీకరణకు సంబంధించి మంగళగిరి మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో విఆర్ఓ, గ్రామ సర్వేయర్లు ,డిజిటల్ అసిస్టెంట్లకు మంగళవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. తహశీల్దార్ రాంప్రసాద్ మాట్లాడుతూ కాజ, చిన కాకాని, మంగళగిరి ఆత్మకూరు, పెదవడ్లపూడి, చిన్నవడ్లపూడి, రామ చంద్రపురం, నూతక్కి గ్రామాల్లో కార్యక్రమాన్ని చేపట్ట నున్నట్లు చెప్పారు. గ్రామాల్లో చాలా చోట్ల మరణించిన వారే పట్టాదారులుగా నమోదై ఉందని తెలిపారు. భూమి హద్దుల్లో వ్యత్యాసాలు, ప్రభుత్వ భూములు ప్రైవేట్ భూములుగా, ప్రైవేట్ భూములు ప్రభుత్వ భూములుగా రికార్డుల్లో ఉందని వీటన్నింటినీ పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. భూ సర్వేకి సంబంధించిన సమస్యలు ఎదుర్కొంటున్న వారు కూడా తమ పేర్లను నమోదు చేసుకుని రికార్డుల శుద్ధీకరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

అమరులైన సైనికులకు గల్లా నివాళి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పార్లమెంట్ పై దాడి ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి గుంటూరు పార్లమెంట్ సభ్యులు గల్లా జయదేవ్ నివాళి అర్పించారు. ప్రజాస్వామ్య ఆలయంగా భావించే పార్లమెంటు పై ఉగ్రమూకలు దాడికి పాల్పడి 21 ఏళ్లయిందన్నారు. మంగళవారం అమరులైన జవాన్లకు భారత పార్లమెంట్ ఆవరణలో నివాళులు అర్పించారు ,నాటి ఘటనలో అసువులు బాసిన సైనికులకు, పార్లమెంట్ సిబ్బందికి జయదేవ్ శ్రద్ధాంజలి ఘటించారు. సైనికుల త్యాగాలు మరువలేనివన్నారు. ఉగ్రవాదం మానవాళికి, ప్రపంచ శాంతికి ముప్పు అని పేర్కొన్నారు. ప్రపంచదేశాలన్నీ కలసి ఉగ్రవాదాన్ని అరికట్టుందుకు ఐక్యంగా పనిచేయాలని కోరారు.

కొణిజేటి రోశయ్య విగ్రహం ఏర్పాటుకు స్థల పరిశీలన

ప్రజాశక్తి-గుంటూరు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ స్వర్గీయ కొణిజేటి రోశయ్య బహుముఖ ప్రజ్ఞాశాలి అని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు అన్నారు. రోశయ్య విగ్రహాన్ని గుంటూరులో ఏర్పాటు చేయటానికి ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, జెడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్‌తో కలిసి స్థానిక ట్రావెలర్స్ బంగ్లా, హిందూ కాలేజీ జంక్షన్, వెంకటేశ్వర విజ్ఞాన మందిరం సెంటర్లలో పర్యటించి, స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా మంత్రిగా, సిఎంగా పదవులు చేపట్టి రాష్ట్రానికి ఎన్నో సేవలు అందించారని, ఆయన కాంస్య విగ్రహం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ సజీల, వైసిపి నాయకులు, జిఎంసి అధికారులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మెరుగైన ర్యాంకు సాధించాలి

అధికారులతో మాట్లాడుతున్న కావటి శివనాగమనోహర్ నాయుడు

ప్రజాశక్తి-గుంటూరు

స్వచ్ఛసర్వేక్షణ్-2023లో గుంటూరు నగరపాలక సంస్థకు మెరుగైన ర్యాంకు సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు అన్నారు. మంగళవారం స్వచ్ఛ సర్వేక్షణ్‌పై పబ్లిక్ హెల్త్ విభాగం అధికారులు, సిబ్బందితో మేయర్ ఛాంబర్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మేయర్ మాట్లాడుతూ జిఎంసికి మెరుగైన ర్యాంకు సాధనకు అధికారులు, సిబ్బంది అందరూ కృషి చేయాలని, దానికి ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో ముఖ్యమని తెలియచేశారు. నగరంలోని పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలతో సమావేశాలు నిర్వహించి, విద్యార్థుల ద్వారా డివిజన్లలో ర్యాలీలు చేపట్టాలన్నారు. స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, ప్రజలు వ్యర్థాలను సైడు కాలువలలో, రోడ్డు మార్జిన్లలో వేయకుండా చూడాలన్నారు. నగరంలోని ప్రజలు వారి గహాల్లో ఉత్పన్నమయ్యే వ్యర్థాలను తడి, పొడిగా విభజించి, పారిశుధ్య కార్మికులకు అందివ్వాలన్నారు. సి.యం.హెచ్.ఓ విజయలక్ష్మి, యం.హెచ్.ఓ భాను ప్రకాష్, యస్.యస్‌లు సోమశేఖర్, ఆనందకుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్లు రవీంద్ర నాయక్, అనిల్, వర్ష తదితరులు పాల్గొన్నారు.

15 నుంచి వర్సిటీ యువజనోత్సవాలు

ప్రజాశక్తి -ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యునివర్సిటీ యువజనోత్సవాలు ఈనెల 15వ తేదీ నుంచి 17వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు యువజనోత్సవాల కన్వీనర్ ఆచార్య కె. సునీత వెల్లడించారు. మంగళవారం యువజనోత్సవాల ఏర్పాట్లపై ఆమె మాట్లాడుతూ వర్సిటీలో పరిధిలో అంతర కళాశాలల యువజనోత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ యువజన ఉత్సవాలలో ప్రతీ కళాశాల పాల్గొని విద్యార్థుల్లో దాగి ఉన్న సాంస్కతిక ప్రతిభను వెలికితీసేందుకు ఈ యువజనోత్సవాలు దోహపడతాయని అన్నారు. యువజనోత్సవాలలో పాటలు, డాన్స్, రంగస్థలం, ఫైన్ ఆర్ట్స్, లిటరరీ ఈవెంట్లలో పోటీలు నిర్వహిస్తామన్నారు . విద్యార్థులు ఆసక్తిని పరిగణలోకి తీసుకున్న యూనివర్సిటీ అధికారులు అన్ని కళాశాలలు పాల్గొనాలని ఆదేశాలు జారీ చేశారు. కాగా మంగళవారం యువజనోత్సవాలపై సమీక్ష నిర్వహించారు. ప్రారంభకార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థ్ రెడ్డి స్పెషల్ చీఫ్ గెస్ట్‌గా పాల్గొంటారని అన్నారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా యువజన, క్రీడా, సాంస్కతిక శాఖా మంత్రి ఆర్.కె.రోజూ, ప్రముఖ హీరో సంపూర్ణేష్ బాబులు పాల్గొంటారని సునీత తెలిపారు. ఈ సందర్భంలో అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ డా.నాగకిషోర్, కమిటీ సభ్యులు వర్సిటీ అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మహిళలు

మద్యపానం నిషేధించాలి

ప్రజాశక్తి- దుగ్గిరాల

మద్యపానం తమ కాపురాలను కొల్లగొడుతుందని చిలువూరు గ్రామ మహిళలు వాపోయారు. మద్యపానం నిషేధించాలని కోరారు. గ్రామంలో మంగళవారం టిడిపి మహిళా విభాగం ఆధ్వర్యంలో జరిగిన మాట మంతీ కార్యక్రమంలో వారు గ్రామానికి చెందిన మహిళలతో సమావేశం నిర్వహించారు. వారుమాట్లాడుతూ ఇళ్ల స్థలాలు గ్రామానికి దూరంగా కేటాయించారని ఇల్లు కట్టిస్తామన్నారు కానీ కట్టి ఇవ్వలేదని అన్నారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేదని, రోడ్లు అద్వాన్నంగా ఉన్నాయని వాపోయారు. గతంలో రూ.100 రూపాయలు తీసుకెళ్తే నిత్యావసర వస్తువులు వచ్చేవని, ప్రస్తుతం రోజుకు 300 రూపాయలు కావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుద్ర భూలక్ష్మి ,టి. జానకి దేవికె. శ్రీ అనిత , షేక్ షబానా, పి నాగమల్లేశ్వరి, ఎ. జానకి, పి. సుధా, ఎ.పద్మ ,ఓట్ల దుర్గా మల్లేశ్వరి, వంశీ పద్మ పాల్గొన్నారు.

11మంది జూదరులు అరెస్ట్

రూ.14 వేలు నగదు స్వాధీనం

ప్రజాశక్తి -పెదనందిపాడు రూరల్

మండలంలోని వరగాని వడ్డెర కాలనీలో మంగళవారం పేకాడుతున్న 11 మంది జూదరలను ఏఎస్ఐ శ్రీనివాసరావు తన సిబ్బందితో దాడి చేసి పట్టుకొని అరెస్టు చేశారు. వారి వద్ద ఉన్న రూ.14 వేల 20 రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నట్టు శ్రీనివాసరావు తెలిపారు.

చోరీ కేసులు నలుగురు మైనర్లు అరెస్టు

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని దమ్మాలపాడు గ్రామంలో ఇటీవల డబ్బూరి రామస్వామి ఇంట్లో పగటిపూట చోరీ జరిగిన కేసులో నలుగురు బాల నిందితులను అరెస్టు చేసి మైనర్లు కావడంతో గుంటూరులోని జువైనెల్ జస్టిస్ బోర్డుకు పంపినట్లు ఎస్ఐ పట్టాభిరామయ్య తెలిపారు. రామస్వామి ఇంట్లోని బీరువాలో రూ.1.15లక్షల లన నగదు చోరీకి గురికాగ నిందితుల వద్ద నుంచి ఆ నగదును పూర్తి స్థాయిలో రికవరీ చేసినట్లు తెలిపారు. నలుగురు బాల నిందితులు 18 ఏళ్ల లోపు వారే కావడం గమనార్హం.

రైలు కింద పడి కార్మికుడు మృతి

ప్రజాశక్తి- సత్తెనపల్లి రూరల్

రైలు కింద పడి హోటల్‌లో పని చేసే కార్మికుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని వెన్నాదేవి సమీపంలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం కంకణాలపల్లి పంచాయతీ పరిధిలోని వావిలాలనగర్‌కు చెందిన సెల్వరాజ్ యోగరాజ్ ఉరఫ్ మధన గోపాల్ (30) ప్రమాదవ శాత్తు విశాఖపట్నం నుండి లింగంపల్లి వెళుతున్న జన్మభూమి ఎక్స్‌ప్రెస్ రైలు కింద పడి మృతి చెందాడు. మృతుడు యోగరాజ్,భార్య దేవి లు సత్తెనపల్లి పట్టణంలోని కేరళా హెూటల్‌లో పనిచేస్తున్నారు. యోగరాజ్ మృతి చెందటంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారు .రైల్వే పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాశీరావుకు పిహెచ్‌డి ప్రధానం

ప్రజాశక్తి- ఏఎన్ యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ సోషల్ వర్క్ విభాగంలో పరిశోధన చేసి గ్రంథం సమర్పించిన కె.కాశీరావుకు పిహెచ్‌డి ప్రధానం చేసినట్లు రీసెర్ఛ్ సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి కిరణ్మయి మంగళవారం తెలిపారు. రీసెర్ఛ్ డైరెక్టర్‌గా ఆచార్య వై అశోక్ కుమార్ వ్యవహరించారు. కాశీరావుకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

నోటీసు
మహారాజశ్రీ గుంటూరు 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ.నెం:1024/2022 ఇన్ ఒ.యస్.నెం:28/2013

బిట్వీన్:
గడ్డం సాంబశివరావు వగైరాలు
...పిటీషనర్లు/వాదులు
మరియు
గడ్డం సుబ్బాయమ్మ వగైరాలు
...రెస్పాండెంట్లు/ప్రతివాదులు

టు,
ఆర్-25: షేక్ సర్దార్, తండ్రి సిలార్,
నివాసం. హెచ్.నెం:4-59, చవళ్ళమూడి గ్రామము, వట్టిచెరుకూరు మండలం, గుంటూరు జిల్లా.

పై నెంబరు ఐ.ఏ.లో (ఐ.ఎ.నెం: 1024/2022 ఇన్ ఒ.యస్.నెం: 28/2013) రెస్పాండెంటు, ప్రపోజ్డ్ పార్టీ అయిన మీకు పైకోర్టు వారి నుండి నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందువలన ఈ వార్తా పత్రిక ద్వారా మీకు తెలియజేయునది ది. 16-12-2022కి వాయిదా వేసియున్నారు. ఆ రోజు ఉదయం 10.30 గం.లకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావాను మీ పరోక్షమందు తీర్మానించ గలరని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
వాయిదా తేది: 16-12-2022

ఎన్. చలపతిరావు,
పిటీషనరు/వాది తరపు న్యాయవాది,
గుంటూరు.

ఆర్డర్ 21. రూల్ 66 సి.పి.సి నోటీసు
మహారాజశ్రీ గురజాల సీనియర్ సివిల్ జడ్జి:గురజాల వారి కోర్టు నందు
ఈ.పి.28/2021 ఇన్ ఒ.యస్.223/2018

బిట్వీన్:
కాంద్రకొండ ఫ్రాన్సిస్ ....డి.హెచ్.ఆర్
మరియు
కేతావత్ కుమార్ ...జె.డి.ఆర్

టు,
కేతావత్ కుమార్, తండ్రి. గాసిరాం, 43 సం॥లు
హసనాబాద్ తండా,
నివాసం డోర్.నెం.12-3-250, మీనాక్షి @ ఆంజనేయులు కంటి ఆసుపత్రి దగ్గర, సాగర్ రోడ్డు, మాచర్ల టౌన్ అండ్ మండలం, గుంటూరు జిల్లా. ప్రస్తుతం పల్నాడు జిల్లా.

పై నంబరు ఈ.పి నందు డిక్రీ హోల్డర్ మీ ఆస్తిని వేలం వేయు నిమిత్తం దాఖలు చేసి మీకు ఎన్నిసార్లు నోటీసులకు ఆర్డర్ వేసినను మీరు తీసుకొన నందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయునదేమనగా ది.22-12-2022 వ తేదీన కోర్టువారు షరతులు నిర్ణయించుటకు ఏర్పరచినారు. కావున మీరు స్వయముగా గానీ లేదా వకీలు ద్వారా కానీ కోర్టువారి ఎదుట ది.22-12-2022 వ తేదీ ఉదయం 10-30 ని॥లకు హాజరై మీ ఆక్షేపణలను తెలియజేయని యెడల మీ పరోక్షమందు దావా తీర్మానించబడునని తెలియజేయడమైనది.
వాయిదా తేది:22-12-2022

ఇట్లు
నిమ్మల శ్యామలా దేవి,
డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాది,
సెల్.నెం.8096993546

జనరల్ నోటీసు
మహారాజశ్రీ తెనాలి 11 వ అడిషనల్ డిస్ట్రిక్టు సివిల్ జడ్జి వారి కోర్టులో
జి.డబ్ల్యు.ఓ.పి.నెం.1228/2022

బిట్వీన్:
వంగల సందీప్ తండ్రి.నాగేశ్వరరావు, విజయవాడ
...పిటీషనరు
మరియు
వంగల గీతిక భర్త.సందీప్, విజయవాడ.
...రెస్పాండెంట్

పై నెంబరు పిటీషనులోని పిటీషనరు తన మైనరు కుమారుడు వంగల నీవాన్స్‌ను రెస్పాండెంటు నుండి తన కస్టడీకి ఇప్పించి పిటీషనరును గార్డియన్ గా నియమించమని కోరుచూ పిటీషను దాఖలు చేసియున్నారు. సదరు పిటీషనులో ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు ఉన్న యెడల తెలియజేయవలసినదిగా జనరల్ నోటీసు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది.19-12-2022కి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం గం.10-30ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, మీ తరుపు న్యాయవాది ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయగలరు. లేని యెడల సదరు పిటీషనును మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడునని యావన్మందికి తెలియచేయుచున్నాను.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
వాయిదా తేది:19-12-2022

డి.శ్రీధర్,
పిటీషనరు తరుపు అడ్వకేటు,
తెనాలి, సెల్.నెం.9383697314.

మహారాజశ్రీ తెనాలి మొదటి అడిషనల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. నెం. 23/2022 ఇన్ ఓ.యస్.నెం. 12/2020

బిట్వీన్ :
Rasigiri Venkata Lakshmi
... Petitioner / Plaintiff
and
Kaza Nagajyothi & Others
... Respondents / Defendants

To,
2nd Respondent / 2nd Defendant :
Kaza Dilip Kumar, S/o Late Srinivasa Rao, R/o Door NO. 16-33-14, Vangara Venkatappaiah Street, Salipet, Tenali, Guntur District.

పై నెంబరు పిటిషన్‌లో మీకు శ్రీ కోర్టువారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు పై పిటిషన్‌లో నోటీసులు జారీ చేసిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు జారీ చేయవలసినదిగా పై కోర్టువారు ఆర్డరు వేస్తూ పిటీషన్‌ను ది. 19-12-2022వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా : 19-12-2022

పోకల లత,
పిటీషను / వాది తరపు అడ్వకేటు, తెనాలి.
గుంటూరుజిల్లా.

పేపరు ప్రకటన
మహారాజశ్రీ చీరాల సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో
ఒ.ఎస్.నెం. 136/2015.
ఐ.ఎ.నెం.917/2019

బాలిన వెంకటరమణ, ...పిటీషనర్/వాది
వర్సెస్
బాలిన మధుబాబు వగైరా.
1 నుండి 4 ప్రతివాదులు
యర్రాకులు రాంమ్మోహనరావు S/o.సుబ్బరాయుడు, వయసు 35 సం.లు, హిందువు, భట్లూరు గ్రామము, సత్తెనపల్లి మండలం, పల్నాడు జిల్లా.
5వ రెస్పాండెంట్ ఇన్...ఐ.ఎ.917/2019.

పై నెంబరు పిటీషన్ ఐ.ఎ.917/2019లో 5వ రెస్పాండెంట్ అయిన నీవు నిన్ను 5వ ప్రతివాదిగా దావా 136/2015 లో చేర్చుమని ఆర్డర్ 1 రూల్ 10 మరియు ఆర్డర్ 16 రూల్ 17 సి.పి.సి. ప్రకారం, పిటీషన్ దాఖలు చేయగా నీవు సదరు నోటీసు స్వీకరించకుండా కాలయాపన చేస్తూ ఉన్నందున శ్రీ కోర్టువారు ఆర్డర్ 5 రూల్ 20 సి.పి.సి.ప్రకారం పేపరు ప్రకటన ద్వారా 5వ రెస్పాండెంట్ అయిన నీకు ఐ.ఎ.1106/2022 ద్వారా ఉత్తర్వులు జారీ చేసినారు. కావున నీవు స్వయముగా గాని లేక వకీలుద్వారా పై కోర్టులో ది.20-12-2022 ఉదయం గం. 10-30 లకు హాజరై నీ యొక్క ఆక్షేపణ తెలియజేయగలవు. లేనిచో నీ పరోక్షమున శ్రీ కోర్టువారు తీర్మానం చేయగలరని యిందుమూలముగా తెలియజేయడం అయినది.
(శ్రీ కోర్టువారు ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 20-12-2022

ఇట్లు
షేక్ జమ్రుద్ భాషా
కె. రవి,
షేక్ మన్సూర్,
అడ్వకేట్స్, బాపట్ల.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఏ.నెం:325/2020
ఇన్
ఓ.ఎస్.నెం:156/2020

విజయ బ్యాంక్ పొదిలి నౌ మెర్జెడ్ ఇన్ బ్యాంక్ ఆఫ్ బరోడా రిప్రెజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్ పొదిలి ...పిటిషనర్
వర్సెస్
గుర్రం లీలా వెంకట మహాలక్ష్మి మరియు ఒకరు
..... రెస్పాండెంట్స్

టు,
ఆర్1) గుర్రం లీలా వెంకట మహాలక్ష్మి, భర్త లేట్ అక్కయ్య చౌదరి.
ఆర్2) గుర్రం లక్ష్మీ తులసి, తండ్రి లేట్ అక్కయ్య చౌదరి, మైనరు, రిప్రజెండెడ్ బై హర్ గార్డియన్ మదర్ గుర్రం లీలా వెంకట మహాలక్ష్మి ఇద్దరూ, పెన్నెకల్లు గ్రామం, తాడికొండ మండలం, గుంటూరు జిల్లా.

నోటీస్ అండర్ ఆర్డర్ 32 రూల్ 3 ఆఫ్ సిపిసి పై నెంబరు పిటిషనర్, పై నెంబర్ దావా లోని 2వ ప్రతివాదికి 1వ ప్రతివాది తల్లి మరియు గార్డియన్ అయినందున 2వ ప్రతివాదికి 1వ ప్రతివాదిని గార్డియన్ గా నియమించమని కోరి పిటిషన్ ను దాఖలు చేయగా 1వ ప్రతివాది అయిన మీకు నోటీసు జారీ నిమిత్తం తేది:20- 12-2022 నకు వాయిదా కలదు. సదరు తేదీన ఉదయం గం.10:30 ని.లకు మీరు కానీ, తరపు లాయరు గారి ద్వారా గాని పై వారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలసినది. లేనియెడల మీ పరోక్షమునతీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేదీ :20 -12-2022 **ఇట్లు**
పొదిలి **పురాణం సుబ్రహ్మణ్యం,**
తేది:12-12-22 **తాడికొండ రామ్మోహన్‌రావు**
వాది తరపు అడ్వకేట్స్
పొదిలి ప్రకాశం జిల్లా.
సెల్ :9885636729.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్ నెం:156/2020

విజయ బ్యాంకు, పొదిలి, నౌ మెర్జెడ్ ఇన్ బ్యాంక్ ఆఫ్ బరోడా, రిప్రెజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్ పొదిలి ... **వాది**
వర్సెస్
గుర్రం లీలా వెంకట మహాలక్ష్మి మరియు వగైరాలు
..... **ప్రతివాదులు**

టు,
డి1) గుర్రం లీలా వెంకట మహాలక్ష్మి భర్త లేట్ అక్కయ్య చౌదరి.
డి2) గుర్రం లక్ష్మీ తులసి, తండ్రి లేట్ అక్కయ్య చౌదరి, మైనరు, రిప్రజెండెడ్ బై హర్ గార్డియన్ మదర్ గుర్రం లీలా వెంకట మహాలక్ష్మి ఇద్దరూ, పెన్నెకల్లు గ్రామం, తాడికొండ మండలం, గుంటూరు జిల్లా.

దావా సమను

పై నెంబరు వాది లోను అమౌంట్ పరిహారమును రాబట్టే నిమిత్తం డిక్రీ కోరి మీ మీద దావాను పై వారి కోర్టులో దాఖలు చేయగా ప్రతివాదులు అయిన మీకు దావా సమనులు జారీ నిమిత్తం తేదీ: 20-12-2022 నకు వాయిదా కలదు. సదరు తేదీన మీరు ఉదయం గం.10:30 ని.లకు మీరు గాని, మీ తరుపు లాయర్ గారి ద్వారా గాని పైవారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలసినది. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలుసు కొనవలయును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేదీ :20 -12-2022 **ఇట్లు**
పొదిలి **పురాణం సుబ్రహ్మణ్యం,**
తేది:12-12-22 **తాడికొండ రామ్మోహన్‌రావు**
వాది తరపు అడ్వకేట్స్
పొదిలి ప్రకాశం జిల్లా.
సెల్ :9885636729.

మురుగు మధ్య జీవితాలు

- రోడ్లు, డ్రెయినేజీ సదుపాయాలు కల్పించని మున్సిపాల్టీ
- ఇంటి ఎదుటే మురుగునీటి గుంతలు
- నిత్య దుర్గంధం, దోమలు, పందుల బెడద
- పట్టణం నడిబొడ్డున 29 వార్డు పీర్ల మాన్యంలో ఇదీ దుస్థితి

ఇళ్ల మధ్య నిలిచిన మురుగు నీటిలో సంచరిస్తున్న పందులు... ఒ ఇంటి ఎదుట మురుగునీటి నిల్వ కోసం తవ్వుకున్న సంపు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ఏళ్ల తరబడి తాము మురుగు, దుర్గంధం మధ్య రోగాల భయంతో బతుకుతున్నామని పట్టణంలోని పురుషోత్తపట్నం 29 వార్డు ముజావర్ మౌలాలి (పీర్ల మాన్యం) వారివీధి ప్రజలు వాపోతున్నారు. 10-15 ఏళ్లుగా ఇదే అవస్థ పడుతున్నా పట్టించుకునేవారే లేకుండా పోయారని ఆవేదనకు గురవుతున్నారు.

ఈ ప్రాతంలో 150 కుటుంబాలు నివాసం ఉంటున్నా రాకపోకలకు రోడ్లు లేవు. వానొస్తే మొత్తం మరుగుమయం అవుతుంది. గుంత్లో నీరు నిలిచి దోమల ఉధృతి పెరుగుతుంది. పందుల బెడద సరేసరి. డ్రెయినేజీ కాల్వలు లేకపోవడంతో ఇళ్లల్లో వాడుకునే నీటిని ఎవరి ఇళ్ల ముందు వారు గుంతలు తవ్వి నిల్వ చేసుకుంటున్నారు. కొన్ని సందర్భాల్లో ఆ గుంతలు నిండి మరుగు నీరంతా రోడ్లపైకి చేరి రాకపోకలకు అసౌకర్యం ఏర్పడుతోంది. ఏడాది మొత్తం ఇదే దుస్థితి నేపథ్యంలో దోమల వ్యాప్తి విపరీతంగా ఉండడంతోపాటు నిత్యం దుర్గంధంలో స్థానికులు జీవించాల్సి వస్తోంది. దోమల నివారణ చర్యలు తమ ప్రాంతంలో అస్సలు చేపట్టరని ఇక్కడివారు చెబుతున్నారు. రాత్రివేళల్లో విద్యుత్ సరఫరా నిలిచిన సందర్భంలో రోడ్లపై మురుగు నీటి వల్ల జారిపడి పక్కనే ఉన్న గుంతల్లోనూ పలువురు పడిన ఘటనలూ ఉన్నాయి.

మేమున్నామని గుర్తించండి

పట్నం నడిబొడ్డునున్న మా ప్రాంతానికి సిమెంట్లు రోడ్లుగాని, డ్రెయినేజీలు గానీ లేవు. దోమలు, పందులతో సహజీవనం చేయాల్సి వస్తోంది. నాయకులు ఓట్లప్పుడు వస్తారుగాని తర్వాత ఎవరూ పట్టించుకోరు. కనీసం వాలంటీర్ అయినా వచ్చిన పాపాన పోలేదు. ఇక్కడ మనుషులు బతుకుతున్నారనే విషయమైనా అధికారులు, నాయకులు గుర్తించాలి.

అబ్దుల్ ఘని, స్థానికుడు.

ఇక్కడ పదేళ్ల నుండి అద్దెకుంటున్నాం. వానొస్తే మరుగు నీరు ముంచేస్తుంది. అందులో పందులు తిరుగుతూ ఉంటాయి. దోమలు ఉధృతికి తట్టుకోలేకపోతున్నాం. నిత్యం దుర్వాసన వస్తున్నా తప్పనిసరి పరిస్థితుల్లో జీవిస్తున్నాం.

షేక్ మస్తాన్‌వలి, స్థానికుడు.

మిర్చి పొలాల్లో పురుగు మందులు వేయొద్దు

పొలాలను పరిశీలిస్తున్న ఉద్యానవన శాఖాధికారులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మిర్చి పైరుపై పురుగు మందును ఎట్టి సరిస్థితుల్లోనూ చల్లొద్దని ఉద్యాన శాఖాధికారులు స్పష్టం చేశారు. తుపాను నేపథ్యంలో మిర్చిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు ఉద్యాన శాఖాధికారులు వివరించారు. ఈ మేరకు పొలాలను ఉద్యాన శాఖాధికారి సిహెచ్ జనని మంగళవారం పరిశీలించారు. అధిక వర్షాలకు వర్షాలకు ఉరకెత్తిన మిర్చి మొక్కలను కాపాడుకోవడానికి 10 గ్రాముల యూరియా, 10 గ్రాములు పంచదార కలిపి ద్రావణాన్ని తయారు చేసుకోవాలని, వారంలో రెండుసార్లు పిచికారీ చేయాలని సూచించారు. మొక్కలు వడబడి తలవాలిస్తే లీటరు నీటికి 5 గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్ కలిపిన మిశ్రమాన్ని పిచికారీ చేయాలన్నారు. మొక్కల్లో ఇనుప ధాతు లోపాన్ని గుర్తిస్తే 10 లీటర్ల నీటిలో 50 గ్రాముల అన్నభేది, ఒక నిమ్మ చెక్క రసం కలిపి పిచికారి చేయాలని, కాపుతో వాలిపోయిన మిర్చి మొక్కలను జాగ్రత్తగా నిలబెట్టి మొదళ్ళ చుట్టూ మట్టిని వేయాలని, పై పాటుగా ఎకరానికి అదనంగా 30 కిలోల యూరియా, 15 కిలోల పొటాష్, 200 గ్రాముల వేపపిండి వేయాలని వివరించారు. పూతరాలుతుంటే ఒక మిల్లీ లీటరు ప్లోనోఫిక్స్ 4.5 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాన్నారు.

మిర్చికి నష్టమేమీ లేదు : హెచ్‌ఒ

ప్రజాశక్తి - చిలకలూరిపేట

మాండూస్ తుపాను ప్రభావంతో ఐదారు రోజుల నుండి వర్షాలు కురుస్తున్నా మిర్చికి నష్టమేమీ లేదని మండల హార్టికల్చర్ అధికారి కిషోర్ మంగళవారం తెలిపారు. గతేడాది ఆరు వేల ఎకరాల్లో మిర్చి సాగవగా, ఈ ఏడాది రెండున్న, మూడు వేల ఎకరాల్లోపే సాగైందని తెలిపారు. అధిక వర్షాలానంతరం మిర్చిలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులపై వివరించారు. వేరుకుళ్లు నివారణకు కాపర్ ఆక్సిక్లోరైడ్ 3 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి మొదళ్లను బాగా తడపాలని చెప్పారు. కాయకుళ్ళ తెగులు/కొమ్మఎండు తెగులు నివారణకు టెబుకోనజోల్, ట్రిఫ్లోక్సీస్ట్రోబిన్ గ్రాన్యువల్ పచికారీ చేయాలని సూచించారు. బ్యాక్టీరియల్ ఆకుమచ్చ తెగులు నివారణకు కాపర్ ఆక్సిక్లోరైడ్ 3 గ్రాములు, ప్లాంటమైసిన్ 1 గ్రాము ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని వివరించారు. వర్షాల అనంతరం భూమి నుండి పోషకాలను గ్రహించడంలో మొక్కకు ఇబ్బందులు ఏర్పడతాయని, ఈ నేపథ్యంలో 19-19-19, ఫార్ములా - 4, ఫార్ములా - 6, మెగ్నీషి యం సల్ఫేట్‌ను పై పాటు పిచికారిగా చేసుకోవాలని సూచించారు. వర్షం రావడానికి అరగంట ముందు ఇలా పికిచారీ చేస్తే మొక్క దెబ్బతినకుండా ఉంటుందని తెలిపారు.

అథ్లెటిక్స్‌లో కృష్ణవేణి విద్యార్థులకు పతకాలు

ప్రజాశక్తి - నరసరావుపేట : ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఇటీవల నిర్వహించిన అంతర్ కళాశాలల అథ్లెటిక్స్ పోటీల్లో తమ విద్యార్థులు ప్రతిభ చూపి 20కు పైగా పతకాలు సాధించారని కృష్ణవేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు మంగళవారం తెలిపారు. ఈ మేరకు విద్యార్థులను కాలేజీలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో అభినందించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు, ఇతర సాంస్కృతిక అంశాల్లోనూ ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసా నికి, శారీరక దారుఢ్యానికి దోహదం చేస్తాయని చెప్పారు. కార్యక్రమంలో సతీష్‌బాబు, తిరుపతిరావు, ఎం.బాలకోటే శ్వరరావు, పీడీ ఆదిబాబు, మహమ్మద్, షకీలా పాల్గొన్నారు.

వాయిదాలకు పెనాల్టీలు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

జీతాలు విడుదలవ్వని నేపథ్యంలో తాము చెల్లించాల్సిన వివిధ వాయిదాలకు పెనాల్టీలు రూ.600-800 వరకూ పడుతున్నాయని, చెక్‌బౌన్స్ ఛార్జీలు చెల్లించాల్సి వస్తోందని ఉపాధ్యాయులు వాపోతున్నారు. రెండో వారం పూర్తవుతున్నా జీతాలు ఇవ్వకపోవడం దారుణమని ప్రభుత్వం తీరుపై మండిపడుతున్నారు. తమను ఇప్పటికే ప్రభుత్వం ఎన్ని రకాలుగా ఇబ్బంది పెట్టాలో అన్ని రకాలుగా ఇబ్బంది పెడుతోందని, ఆర్థికంగానూ ఇబ్బంది పెట్టడం దారుణమని అంటున్నారు. దీనివల్ల ప్రభుత్వానికి ఒరిగేదేమిటని ప్రశ్నిస్తున్నారు. ఉద్యోగ సంఘాల నాయకులకు ఓడీ సెలవులు మంజూరు చేసిన ప్రభుత్వం ఉపాధ్యాయ నాయకులకు మాత్రం లేకుండా చేసిందని, ఉపాధ్యాయులపట్ల కక్షగట్టినట్లు వ్యవహరిస్తోందని ఆవేదనకు గురవుతున్నారు.

అథ్లెటిక్స్‌లో వాగ్దేవి విద్యార్థులకు ప్రతిభ

ప్రజాశక్తి - నరసరావుపేట : ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఇటీవల నిర్వహించిన అంతర్ కళాశాలల అథ్లెటిక్స్ పోటీల్లో వాగ్దేవి డిగ్రీ కాలేజీ విద్యార్థులు పతకాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఓగూరు నాగేశ్వరరావు మంగళవారం తెలిపారు. త్రిపుల్ జంప్‌లో ఏలిక మణికంట రజతం పతకం, హెప్టాత్లన్‌లో గోరంట్ల నందిని రసత పతకం, 4-100 పరుగులో కర్నాటి పవన్ కుమార్, ఆవుల వేణు, ఏలిక మణికంఠ, తన్నీరు వేణుబాబు కాంస్య పతకాలు సాధించారని తెలిపారు. వీరిని కాలేజీ డైరెక్టర్లు కె.రామకోటేశ్వరరావు, ఆర్.శ్రీనివాసరావు, కె.రాజేంద్రప్రసాద్, ఎం.కోటేశ్వరరావు, పి.కృష్ణారావు, ఐ.క్రిష్ణకిషోర్, పీడీలు ఎం.సైదారావు, ఆర్.ఆంజనేయులు అభినందించారు.

రైతు సంఘం జెండావిష్కరణ

ప్రజాశక్తి - యడ్లపాడు

కేరళలోని త్రిసూర్‌లో నిర్వహించే అఖిల భారత కిసాన్‌సభ (ఎఐకెఎస్) జాతీయ మహాసభ జయప్రదం కోసం మండల కేంద్రమైన యడ్లపాడులోని పిఆర్ విజ్ఞాన కేంద్రం వద్ద రైతు సంఘం జెండాను మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమానికి రైతు సంఘం మండల అధ్యక్షులు కె.రామారావు అధ్యక్షత వహించగా నాయకులు ఎం.రామారావు మాట్లాడారు. పి.కృష్ణ, కె.రామస్వామి, వి.శ్రీనివాసరెడ్డి, కె.రోశయ్య, ఎం.పద్మారావు, పుల్లయ్య, జె.శంకరరావు, ఎం.సీతారామయ్య పాల్గొన్నారు.

రెజ్లింగ్ జాతీయ స్థాయి పోటీలకు ధనలక్ష్మి విద్యార్థి

ప్రజాశక్తి - ఈపూరు

ఆల్ ఇండియా రెజ్లింగ్ పోటీలకు మండలంలోని ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాల విద్యార్థి ఎన్.సత్యనారాయణ నాయక్ ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ చుండు వెంకటరావు తెలిపారు. గుంటూరు ప్రభుత్వ మహిళ కళాశాలలో ఈనెల 12వ తేదీన జరిగిన అంతర్ కళాశాలల పురుషుల రెజ్లింగ్ పోటీల్లో 77 కిలోల విభాగంలో బంగారు పతకం సాధించినట్లు తెలిపారు. ఈనెల 27, 28, 29 తేదీల్లో మహారాష్ట్రలోని కొల్లాపూర్‌లో ఉన్న శివాజీ యూనివర్సిటీలో నిర్వహించే అంతర్ విశ్వవిద్యాలయం పోటీల్లో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం జట్టు తరఫున ఎన్.సత్యనారాయణ నాయక్ పాల్గొటారని తెలిపారు. పతకం సాధించిన సత్యనారాయణనాయక్‌ను కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ మేదరమెట్ల రామశేషగిరిరావు, అధ్యాపకులు వై.సురేష్, ఎం.దాసు, ఆర్.బలరాం నాయక్, ఎం.సురేష్‌కుమార్ అభినందించారు.

మళ్లీ గెలిపించండి : మంత్రి రజిని

ప్రజాశక్తి-యడ్లపాడు

మండలంలోని తిమ్మాపురంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించగా రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజిని పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలపై కరపత్రాలు ఇచ్చారు. హామీలన్నీ అమలు చేస్తున్న తమ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించాలని కోరారు.

దుగ్గిరాల మండలం చిలువూరులో నీటమునిగిన వరి పంటను పరిశీలిస్తున్న బైరగాని శ్రీనివాసరావు తదితరులు

చేబ్రోలు మండలం శలపాడులో మినుము పంట పరిశీలిస్తున్న కంచుమాటి అజయ్‌కుమార్ తదితరులు

నిండా మునిగారు.. రైతుల్ని తక్షణం అదుకోండి

చేబ్రోలు, దుగ్గిరాల మండలాల్లో పైర్లను పరిశీలించిన రైతు, కౌలు రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి - దుగ్గిరాల

తుపానుతో పంట నష్టపోయిన కౌలు రైతులను, రైతులను ఆదుకోవాలని, పండిన ప్రతి వరిగింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి బైరగాని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో దుగ్గిరాల మండలం చిలువూరు తదితర గ్రామాల్లో పంట పొలాలను పరిశీలించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆరుగాలం కష్టించి పనిచేసి పండించిన పంట తపాను వలన చేతికి రాకుండా పోతున్నదని రైతాంగం తీవ్ర ఆందోళనలో ఉన్నారన్నారు. కోత కోసిన తర్వాత కళ్లాల్లోనే ఉండిపోయిన ధాన్యం తడిచిపోతుండటంతో దిక్కుతోచని స్థితిలో రైతాంగం ఉన్నారని, అలాగే అనేక పంట పొలాలు ఒరిగిపోయాయని, అవి నీళ్లల్లో నాని మొలకెత్తుతున్నాయని దీనివల్ల పండిన ధాన్యం చేతికి రాక రైతులు నష్ట పోయారని ఆయన అన్నారు. ఇప్పటివరకు అధికారులు పొలాలకు వచ్చి పరిశీలించలేదని ఆవేదన వ్యక్తం చేశారు .తేమ శాతంతో సంబంధం లేకుండా పండించిన ప్రతి దాన్యపు గింజని కనీస మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఆయన కోరారు. ఈ సంవత్సరం వరి దిగుబడి బాగుందని అనుకుంటున్న సమయంలో ఇలా జరగడం రైతుకు కన్నీరు తెప్పిస్తున్నదని ఆయన చెప్పారు. పండిన మినప పంట కూడా వర్షాల వలన బూజు వచ్చి తెల్లగా మారిందని, దిగుబడి కూడా సగానికి సగం పడిపోతుందన్నారు. వరికి ఎకరాకు రూ.20వేలు, మినుము ఎకరాకు రూ.10వేలు నష్టపరిహారం తక్షణం చెల్లించి వారిని ఆదుకోవాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. అనంతరం చిలువూరు ఆర్‌బికె సందర్శించి కొనుగోలు ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. దాదాపు 50 మంది రైతులు ఆర్‌బికెలో నమోదు చేసుకోగా వారందరూ తేమశాతం నిబంధన వల్ల బయట రైసుమిల్లలకి, బ్రోకర్లకి అమ్ముకున్నారని దీనివల్ల రైతులకు ప్రయోజనం ఏంటి అని ఆయన ప్రశ్నించారు. ఒకసారి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేశాక వాటిని మిల్లులకు చేరవేసే బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలని రైతుకు అంటగట్ట రాదని కోరారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మన్నవ నాగమల్లేశ్వరరావు, భీమవరపు అమ్మిరెడ్డి, వల్లభనేని సాంబశివరావు, కరె దావీదు , నెమలి కంటి నాగేంద్రం, శంగారపాటి వెంకటరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చేబ్రోలు

మాండూస్‌తో దెబ్బతిన్న వరి, మిర్చి అపరాల పంట పొలాలను మండలంలోని శల పాడు, శుద్ధపల్లి గ్రామాలలో పరిశీలించామని, ప్రభుత్వం పంట నష్టపరిహారం ఇచ్చి రైతుల్ని ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అధిక వర్షాలలో వైరస్ లు సోకడం వలన రైతు సాగుబడి ఖర్చు పెరిగి దిగుబడి తగ్గి ఆందోళనలో ఉన్నారన్నారు. మిర్చికి వైరస్ సోకడంతో ఆకుముడత తెగులు విపరీతంగా రావడం వలన మరలా తిరిగి పూత రాకుండా పోవటం మరియు బాగా దిగుబడి తగ్గిపోవడం రైతుకు నష్టం కలుగుతుందన్నారు. మినుము ఎకరాకు రైతులు రూ.20వేల ఖర్చు చేసి , పంట చేతికొచ్చేసమయానికి తుపానుతో పూర్తి గా నష్టపోయారన్నారు. తిరిగి అపరాల వేయటానికి రైతులకు ఉచితంగా విత్తనాలను, సబ్సిడీతో ఎరువులను అందించి రైతులు మరియు కౌలు రైతులను పూర్తిస్థాయిలో ఆదుకోవాలని కోరారు. వరి పంటను హార్వెస్ట్ పద్ధతులు కోత సమయంలో వర్షాలు పడటం వలన తడిసిన ధాన్యము మొక్క మొలవడంతో ఆరబోసిన ఉపయోగం లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. తడిచిన వరి ధాన్యాన్ని ప్రైవేట్ మార్కెట్లో రూ.500 తక్కువగా అడుగుతున్నారని తేమ వలన దెబ్బతిన్న ధాన్యాన్ని నిబంధనను సడలించి మద్దతు ధరకు ప్రభుత్వం కొనాలని కోరారు. రైతులకు ఇవ్వాల్సిన ఇన్సూరెన్స్ ను కూడా ప్రభుత్వము మాటలకే పరిమితం అవుతుందని రైతు సంఘాల ఒత్తిడి మేరకే ఐదు శాతం ఇన్సూరెన్స్ మాత్రమే రైతులకు చెల్లించటం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో పంట నష్టపో యిన రైతులు బొద్దులూరి నరసింహారావు, బందెల రాంబాబు, దేవరపల్లి వెంకటేశ్వరరావు, కావూరి వాసుదేవరావు, దాటి భాస్కరరావు, ఆరెమండ్ల పున్నారావు, దేవరపల్లి సతీష్, బి శ్రీనివాసరావు, ముత్తయ్య పాల్గొన్నారు.

సంక్షోభంలో రవాణా రంగం

ఎఐఆర్‌టిడబ్ల్యూఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మయ్య

ఆటో డ్రైవర్ యూనియన్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బి.లక్ష్మణరావు, నన్నపనేని శివాజి

బి.లక్ష్మణరావు

ఎన్.శివాజి

మాట్లాడుతున్న ఆర్ లక్ష్మయ్య వేదికపైన ముజఫర్ తదితరులు

ప్రజాశక్తి - మంగళగిరి

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న మోటార్ వెహికల్ వాహనాల చట్టం వలన దేశ వ్యాప్తంగా రవాణా రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని ఎఐఆర్‌టి డబ్ల్యూఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మయ్య అన్నారు. మంగళవారం గుంటూరు జిల్లా ఆటో డ్రైవర్ యూనియన్ మూడవ మహాసభ మంగళగిరి సిఐటియు కార్యాలయంలో నాయకులు వై కమలాకర్, షేక్ మస్తాన్ వలి, ఎజెసి కొండలరావు అధ్యక్షతన నిర్వహించారు. లక్ష్మయ్య తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ అయిల్ ధరను తగ్గిస్తానని కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం అయిల్ ధరలు ఆకాశానికి పెంచిందన్నారు. దీంతో రవాణా రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని, ఆటో కార్మికుల పరిస్థితి దారుణంగా ఉందని అన్నారు. కోవిడ్ సమయంలో ప్రపంచ దేశాల్లో ప్రజలను ఆదుకోవడానికి ఆయా ప్రభుత్వాలు ప్రజల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేస్తే బిజెపి ప్రభుత్వం ఒక్క పైసాకూడా ఇవ్వలేదన్నారు. ఇవ్వకపోగా ఆయిల్ ధరలపై ఎక్సైజ్ సుంకం పెంచి ప్రజలపై భారాలు వేసిందని విమర్శించారు. రవాణా రంగంపై భారత దేశ ప్రభుత్వానికి 2018-19 సంవత్సరంలో రూ. 1,26 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు. 2023 మార్చి నాటికి రూ.4లక్షల కోట్లు ఆదాయం వచ్చే విధంగా ఉందన్నారు. ఆదాయం వస్తున్నప్పటికీ మోడీ ప్రభుత్వ మాత్రం రవాణా రంగ కార్మికుల కోసం ఏ విధమైన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడం లేదని, వెంటనే కేంద్ర ప్రభుత్వం సామాజిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి రవాణా రంగ కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో రవాణా కార్మికులు సంఘటితమై ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజఫర్ అహ్మద్ మాట్లాడుతూ రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం ఆటోరంగ కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో 13 లక్షల మంది ఆటో కార్మికులు ఉంటే కేవలం రెండున్నర లక్షల మందికి మాత్రమే రూ.పదివేలు చొప్పున ప్రభుత్వం జమ చేస్తుందని అన్నారు. కేరళ తరహా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తే ఆటో రంగు కార్మికులకు అనేక వసతులు ఏర్పడతాయని పేర్కొన్నారు. తొలుత సిఐటియు జెండాను సీనియర్ నాయకులు జెవి రాఘవులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నన్నపనేని శివాజీ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ ఎస్ చెంగయ్య, ప్రైవేట్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ జిల్లా కార్యదర్శి బి లక్ష్మణరావు, సిఐటియు పట్టణ నాయకులు బివి జవహర్లాల్, టాటా మ్యాజిక్ యూనియన్ అధ్యక్షులు ఏ ఆర్ జె సి కొండలరావు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు టి శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకష్ణ, సిఐటియు జిల్లా నాయకులు ఎం భాగ్యరాజు పాల్గొన్నారు.

జెండాను ఆవిష్కరిస్తున్న జెవి రాఘవులు

21 మందితో జిల్లా నూతన కమిటీ

అనంతరం 21 మందితో జిల్లా ఆటో డ్రైవర్ యూనియన్ నూతన కమిటీ ఎన్నికయింది. అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులుగా బి లక్ష్మణరావు, నన్నపనేని శివాజి, గౌరవాధ్యక్షులుగా షేక్ మస్తాన్‌వలి, ఉపాధ్యక్షులుగా కె రాజు, సహాయ కార్యదర్శిగా పఠాన్ నాగుల్‌మీరా, కోశాధికారిగా జి శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

15 మందితో మంగళగిరి పట్టణ కమిటీ

15 మందితో మంగళగిరి పట్టణ కమిటీ అధ్యక్ష,కార్యదర్శులుగా షేక్ తాల్, టి శ్రీరాములు గౌరవాధ్యక్షులుగా వై కమలాకర్ ఎన్నికయ్యారు.

తడిచిన, రంగు మారిన ధాన్యాన్నీ కొంటాం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మాండూస్ తుపాను వల్ల పంటలకు కలిగిన నష్టంపై ప్రభుత్వానికి నివేదిక పంపనున్నట్టు పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజరు జి.లక్ష్మీ తెలిపారు. ఎటువంటి ఆంక్షలు లేకుండా తడిసిన, రంగుమారిన ధాన్యం కొంటామని తెలిపారు. ఈమేరకు మీడియాలో వచ్చిన కథనాలపై స్పందించిన ఆమె ఈమేరకు వివరణ ఇచ్చారు.

నీటమునిగిన వరిపంట పరిశీలిస్తున్న మాజీ మంత్రి ఆలపాటి

తక్షణమే నష్ట పరిహారం చెల్లించాలి : ఆలపాటి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఆరుగాలం శ్రమించిన అన్నదాత పంట చేటికొచ్చే సమయానికి తీవ్రంగా నష్టపోయాడని, తక్షణమే ప్రభుత్వం వారిని ఆదుకోవాలని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. రూరల్ గ్రామం హాఫ్‌పేట ప్రాంతంలో వర్షాలకు దెబ్బతిన్న పొలాలను ఆయన మంగళవారం పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. పలువురు రైతులు కనీసం పెట్టుబడి రాకపోగా, నష్టపోయే పరిస్థితి నెలకొందని, అప్పు చేసి పెట్టుబడులు పెట్టామని వాపోయారు. నేలకొరిగి. నీట మునిగిన వరిలో మొక్క మొలుస్తోందని రైతులు ఆయనకు చూపారు. ఈ సందర్భంగా ఆయన ఆలపాటి మాట్లాడుతూ ప్రకృతి బీభత్సానికి రైతులు అన్ని విధాలుగా నష్టపోయారన్నారు. తక్షణమే రైతులను ఆదుకునేందకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో రైతుల తరపున ఆందోళనకు సిద్ధమని ప్రకటించారు. సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మను కలిసి మొలకొచ్చిన వరి కంకులను చూపారు. రైతులకు ఇది కోలుకోలేని దెబ్బని, ప్రభుత్వ పరంగా వారిని ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఫుడ్ ప్రాసెసింగ్ ఎవర్‌గ్రీన్

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న భాస్కర్‌రావు

రానున్న కాలంలో ఫుడ్ సైన్స్ టెక్నాలజీ, ఫుడ్ ప్రాసెసింగ్‌లలో నైపుణ్యం పొందిన విద్యార్థుల భవిష్యత్ ఎవర్‌గ్రీన్‌గా ఉంటుందని ఏపీ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ఎలెక్ట్ ప్రెసిడెంట్ పి భాస్కర్‌రావ్ అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో 'ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ ఎంప్లాయ్‌మెంట్ ఆపర్చునిటీస్ ఇన్ ఫుడ్ సెక్టార్' అనే అంశంపై విద్యార్థులకు ప్రత్యేక అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్‌రావ్ మాట్లాడుతూ దేశంలో ఇప్పుడిప్పుడే ఫుడ్ ప్రాసెసింగ్ రంగం విస్తరిస్తున్నందు వలన ఫుడ్ ప్రాసెస్‌గానీ, ఫుడ్ టెక్నాలజీకి సంబంధించిన యూజీ, పీజీ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు మంచి డిమాండ్ ఉంటుందన్నారు. ఫుడ్ టెక్నాలజీ కోర్సులు చేసిన వారు ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థల్లో బయోకెమిస్ట్, ఆర్గానిక్ కెమిస్ట్, ఫుడ్ టెక్నాలజిస్ట్, హెూంఎకనామిస్ట్, రీసెర్చ్ సైంటిస్ట్, న్యూట్రిషనల్ థెరపిస్ట్, ప్రొడక్ట్/ప్రాసెస్ డెవలప్‌మెంట్ సైంటిస్ట్, క్వాలిటీ మేనేజర్, రెగ్యులేటరీ అఫైర్స్ ఆఫీసర్, సైంటిఫిక్ ల్యాబొరేటరీ టెక్నీషియన్ వంటి ఉద్యోగాలు దక్కించుకోవచ్చన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వేగంగా జరుగుతున్న పట్టణీకరణ, మారుతున్న ప్రజల జీవనశైలిలో మార్పుల కారణంగా రెడీ టు ఈట్, సాంప్రదాయ ఆహార పదార్థాలకు మంచి డిమాండ్ పెరుగుతోందన్నారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బిఎస్ఎన్ఎల్‌కు వినియోగదారుల కమిషన్ వడ్డింపు

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

పిడుగురాళ్లకు చెందిన వంకాయల మురళీగోపాలకృష్ణ తన పనుల నిమిత్తం శ్రీలంక వెళుతూ బిఎస్ఎన్ఎల్ వారి రూ.5వేల విలువైన పోస్ట్‌పెయిడ్ రోమింగ్ కార్డ్ కొనుగోలు చేశాడు. అనంతరం శ్రీలంక నుండి తిరిగి వచ్చిన తర్వాత బిఎస్ఎన్ఎల్ వారి వద్ద నుండి రూ.87,880లు చెల్లించాలని గోపాలకృష్ణకు నోటీసు అందింది. తను కొనుగోలు చేసిన కార్డ్ కంటే అనేక రెట్లు అధికంగా బిల్లు చూపిస్తూ నోటీసులు రావటంతో మురళీగోపాలకృష్ణ ఒక్కసారిగా అవాక్కయ్యాడు. దీంతో గుంటూరు జిల్లా వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించాడు. ఇరువురి వాదనలు విన్న కమిషన్ గోపాలకృష్ణ రూ.5వేలకే బాద్యుడని, మిగిలిన అమౌంట్‌కు సంబంధం లేదని మంగళవారం తీర్పునిచ్చారు. అంతేకాకుండా బాధితుడిని మానసిక వేదనకు గురి చేసినందుకుగాను రూ.25వేలు నష్టపరిహారం, కోర్టు ఖర్చుల కింద రూ.3వేలు కూడా చెల్లించాలని గుంటూరు బిఎస్ఎన్ఎల్‌ను ఆదేశిస్తూ వినియోగ దారుల కమిషన్ అధ్యక్షులు టి.సునీత, కమిషన్ సభ్యులు కె.విజయలక్ష్మి, గుంటకల పున్నారెడ్డి తీర్పు వెలువరించారు.

శిక్షణలో మాట్లాడుతున్న జెడ్పి ఛైర్‌పర్సన్ హెనీ క్రిస్టీనా తదితరులు

అభివృద్ధి ప్రణాళికలపై ఒకరోజు శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు

గ్రామ, బ్లాక్, జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళికల తయారీపై పల్నాడు జిల్లాకు సంబంధించిన జెడ్పిటిసిలు, ఎంపిపిలకు, జిల్లా అధికారులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని స్థానిక జెడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పి ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, సిఇఒ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా గ్రామంలో అన్ని ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్, విద్య, వైద్యం, తదితర శాఖలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సక్రమంగా వినియోగించుకొని గ్రామాలను అభివృద్ధి చేయాలని కోరారు. జెడ్పి సిఇఒ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను జిపి/బిపి/డిపి ప్రణాళికలలో చేర్చి అమలు చేస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. కార్యక్రమంలో డిపిఆర్‌సి కోఆర్డినేటర్ పద్మాకర్, జెడ్పి అకౌంట్స్ ఆఫీసర్ జి.శ్రీనివాసరావు ప్రసంగించారు. ఇఒపిఆర్‌డి నాగానంద్, అనురాధ, పంచాయతీ సెక్రెటరీలు రాయల్, ఎస్‌కె అహ్మదాబి, జె.శ్రీనివాసరావు వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు.

శ్రీ అన్నపూర్ణ సేవా సమితి వితరణ

ప్రజాశక్తి -అమరావతి : శ్రీ రామకృష్ణా హిందూ హైస్కూల్లో శ్రీ అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో రాగిజావా, నోట్ ప్యాడ్లు పంపిణీ కార్యక్రమంలో పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి

మాట్లాడుతున్న కలెక్టర్, పక్కన ఎమ్మెల్యే

పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని ఫస్ట్ ర్యాంక్ తెచ్చుకున్న విద్యార్థులకు రూ.15000 విలువచేసే ఒక ఐ ప్యాడ్ ఉచితంగా బహుకరిస్తామన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పెదకూరపాడు నియోజక వర్గంలో నాడు నేడు ద్వారా గా స్కూల్స్ అభివృద్ధికి రూ.80 కోట్లు, అమ్మ ఒడి ,విద్యా దీవెన , వసతి దీవెన, విద్యా కానుక, గోరుముద్ద వంటి పథకాలకు నియోజక వర్గంలో రూ.190 కోట్లు ఖర్చు చేశామన్నారు. విద్యార్థులకు రాగి జావను మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా సరఫరా చేయుటకు ముందుకొచ్చినశ్రీ సత్య సాయి అన్నపూర్ణ సేవా సమితి వారిని ఎమ్మెల్యే శంకర్ రావు అభినందించారు. ప్రతిభకు పేదరికం అడ్డు కాకూడదని, మట్టిలోనే మాణిక్యాలు ఉంటాయని, పిల్లలు ఆరోగ్యవంతమైన శరీరాన్ని కలిగి ఉన్నప్పుడే విజ్ఞానవంతులు అవుతారని, చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని దానికి ఈ రాగి జావ కూడా ఉపయోగపడుతుందని కలెక్టర్ శివశంకర్ అన్నారు.

ధాన్యం కొనుగోలు సక్రమ నిర్వహణకు

నేటి నుండి డయల్ యువర్ జెసి

- ధాన్యం కొనుగోలులో జాప్యం తగదు
- ప్రైవేటు వ్యక్తుల ప్రమేయం లేకుండా చూడాలి
- ట్రాన్స్‌పోర్టు వాహనాలు అందుబాటులో ఉంచాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో జెసి ఎ. శ్యాంప్రసాద్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలో నేటి నుంచి ధాన్యం కొనుగోలు సక్రమ నిర్వహణ కోసం (డయల్ యువర్ జేసీ) కార్యక్రమం చేపడుతున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి పల్నాడు జిల్లా రెవెన్యూ అధికారులు, మండల తహశీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రధానంగా ఖరీఫ్ సీజన్ పంట కొనుగోలుకు సంబంధించి ఆయా రైతు భరోసా కేంద్రాలు, గోదాముల్లో ఉన్న వసతులు, గోతాలు, తరలించే కూలీలు, రవాణా కోసం ఉపయోగించే వాహనాలు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ఎక్కడా జాప్యం లేకుండా రైతులు పండించిన పంటను తప్పని సరిగా కొనుగోలు చేయాలని సూచించారు. ప్రైవేటు వ్యక్తుల ద్వారా పంట లావాదేవీలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తడిచిన ధాన్యం ఆరబెట్టుకునేందుకు గోదాముల్లో ఖాళీ స్థలాలను కేటాయించాలని సూచించారు. పండిన పంట కొనుగోలుకు సంబంధించి అన్ని ఆర్‌బికెల్లో సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ధాన్యం కొనుగోలు నిమిత్తం జిల్లా కలెక్టరేట్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ వెల్లడించారు. తేమ శాతం అధారంగా రైతులకు గిట్టుబాటు ధరను ఇవ్వాలని సూచించారు. ఏ ఇబ్బంది వచ్చినా జిల్లా కలెక్టరేట్‌కు ఫోన్ ద్వారా నేరుగా ఫిర్యాదు చేయాలని సూచించారు. జిల్లాలో జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం కు సంబంధించి అన్ని గ్రామాల్లో గూగుల్ మ్యాప్ ద్వారా సర్వే వేగవంతం చేయాలన్నారు. కొత్తగా వచ్చిన భూ హక్కు పత్రాల పంపిణీకి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. 2023 ఫిబ్రవరి నాటికి కనీసం రెండు వేల ఎకరాల్లో భూ సర్వే పూర్తి చేయాలన్నారు. సమ్మరీ రివిజన్ - 2023 కార్యక్రమాలను వేగవంతం చేయాలని బి.ఎల్. ఓ లను ఆదేశించారు. ఇదే క్రమంలో డూప్లి కేటింగ్ జరిగితే వివరాలను సేకరించి రద్దు చేయాలని సూచించారు. వి. ఆర్. ఓ లు బెనిఫిషరి ఔట్ రీచ్ యాప్ ద్వారా విద్యార్థులకు అందించే ఇన్ కమ్, కుల ధ్రువీకరణ, ఇతర పత్రాలను అప్ డేట్ చేసి పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకు రావాలని ఆదేశించారు. కార్య క్రమం లో జిల్లా సివిల్ సప్లయ్ డి.ఎం వరలక్ష్మి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళి, ఆయా రెవెన్యూ డివిజన్ అధికారులు, తహశీల్దార్లు తదితరులు హాజరయ్యారు.

ఇందన పొదుపుపై చైతన్యం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

విద్యుత్ శాఖ అధికారులు ఇంధన పొదుపు పై ప్రజల్లో చైతన్యం కల్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ శ్యాం ప్రసాద్ సూచించారు. డిసెంబర్ 14 నుండి 20 వరకు జరిగే దేశవ్యాపిత ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా పల్నాడు జిల్లాలో వారం రోజులు ప్రజల్లో చైతన్యం కల్పించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా స్థానిక యన్.జిఒ సంస్థ తయారు చేసిన ప్రచార సామగ్రి కరపత్రాలు, బ్యానర్, బోర్డులను ఆయన ప్రారంభించారు. ఇంధన పొదుపు అనేది ప్రతి విద్యుత్తు వినియోగదారులు తెలుసుకోవాలని, భావితరాలకు విద్యుత్తు అవసరం ఎంతో ఉందని, దీనిపై అవగాహన లేకుంటే అధిక బిల్లులు చెల్లించే పరిస్థితి వస్తుందని, విద్యుత్తు పొదుపు అంటే డబ్బు పొదుపు చేయడమేనని అన్నారు. కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.కె. దుర్గ పద్మజ, యన్.జి. ఓ సభ్యులు కోటేశ్వరరావు, బంగారయ్య,వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల వారీగా సమాచారం

ప్రజాశక్తి - పెదకూరపాడు : పెదకూరపాడు నియోజకవర్గం లోని పోలింగ్ కేంద్రాల వారిగా సమాచారం ఇవ్వాలని టిడిపి నాయకులు, తాహసిల్దార్ క్షమారాణి, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, ఎన్నికల డేటా ఎంట్రీ ఆపరేటర్ ప్రతాపరెడ్డికి వినతి పత్రం మంగళవారం అందజేశారు. బిఎల్ఓల వివరాలు, ఇప్పటివరకు తొలగిం చిన జాబితా, మరణాల వివరాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో రమేష్, గోపాలరావు, అప్పారావు పాల్గొన్నారు.

క్రిస్మస్‌కు రూ.75 వేలు విడుదల

ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి

మాచర్ల : క్రిస్టమస్ పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని ప్రభుత్వ విప్, ఎం.ఎల్.ఎ పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ విప్ కార్యాలయంలో మున్సిపల్ నిధుల నుండి రూ.75వేలను పలువురు చర్చి పెద్దలకు మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర యువజన సంఘ ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, వైస్ చైర్మన్ పోలూరి నరసింహరావు, కమీషనర్ ఇవి రమణబాబు, పలువురు కౌన్సిలర్స్, పలువురు చర్చి పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

రైతుల్ని ఆదుకుంటాం : ఎమ్మెల్యే గోపిరెడ్డి

ప్రజాశక్తి - నరసరావుపేట

వ్యవసాయం దండుగ అని, ఉచిత విద్యుత్ ఇస్తామంటే కరెంట్ తీగలు మీద బట్టలు ఆరవేసుకోవాలని హేళన చేసిన వ్యక్తి నేడు రైతులపై కపట ప్రేమ చూపిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక 13వ వార్డ్ లో 2వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి మూడేళ్ల జగనన్న పాలనలో జరిగిన మేలును వివరించారు.అనంతరం విలేకరులతో మాట్లాడుతూ వైసిపి పాలనలో ఒక్క కరువు మండలం కూడా లేదని టిడిపి హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా 1600 లకు పైగా కరువు మండలాలు ప్రకటించారని గుర్తు చేశారు. ఆర్‌బికెలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో పంటలు నష్ట పోయిన రైతులను, పంటలను పరిశీలించి, నష్టపరిహారం ఇచ్చి ఆదుకుంటామని ఎమ్మెల్యే గోపిరెడ్డి తెలిపారు.

రైతుల్ని ప్రభుత్వం మోసం చేసింది : టిడిపి

ప్రజాశక్తి - నూజెండ్ల : మండలంలోని రైతులు అన్నింట ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారని నూజెండ్ల మండల టిడిపి రైతు సంఘం అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో మునిగిపోయిన పంటలను మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతుల అభివృద్ధికి సంక్షేమానికి అనేక పథకాలు రచిస్తే నేడు పంటలను కాపాడుకునేందుకు కనీసం ప్రభుత్వం పరదా పట్టలు అందజేయలేక పోతుందన్నారు. పంట పూర్తిగా తడిచిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనాలని డిమాండ్ చేశారు.

నూరు శాతం పన్ను వసూలు చేయాలి

ప్రజాశక్తి - ముప్పాళ్ల : మార్చి నెలఖారులోగా నూరు శాతం పన్ను వసూలు చేయాలని డిఎల్ పివో జయకృష్ణ అన్నారు. మంగళవారం ముప్పాళ్ల, చాగంటివారిపాలెం, తురకపాలెం గ్రామాల్లో గల ఎస్ డబ్ల్యుపిసి షెడ్డులను ఆయన పరిశీలించారు. అనంతరం ఎంపిపి కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో వందశాతం ఇంటి పన్ను లక్ష్యంగా పెట్టుకోవా లన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి మొక్కలు పెంచాలన్నారు. పంచాయతీలలో వారానికి రెండుసార్లు ఫాగింగ్ చేయా లన్నారు. కార్యక్రమంలో ఎంపిడివో పుట్టారెడ్డి, ఈవోపిఆర్డీ రూపావతి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జ్ఞానేశ్వర ఫౌండేషన్ వితరణ

ప్రజాశక్తి - నాదెండ్ల : తాము సంపాదించిన దానిలో 20 శాతం చిలకలూరిపేట నియోజకవర్గములో ఉన్న పేదవారికి సహాయం చేసే ఉద్దేశముతో జ్ఞానేశ్వర ఫౌండేషన్ స్థాపించామని సంస్థ చైర్మన్ షేక్ జాన్ సైదా అన్నారు. నాదెండ్ల మండలం చందవరంలో జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన వృద్ధులకు కళ్ళ జోళ్ళ పంపిణీ కార్యక్రమంలో జాన్ సైదా మాట్లాడారు. కళ్ళ జోళ్ళ పంపిణీ కార్యక్రమం జ్ఞానేశ్వర ఫౌండేషన్ నిర్మహించడం చందవరం గ్రామములోనే ప్రథమం అని నాదెండ్ల మండల మాజీ ఎంపిపి కంజుల వీరారెడ్డి అన్నారు. అనంతరం గ్రామములోని 236 వృద్ధులకు కళ్ళ జోళ్ళను పంపిణీ చేశారు. కార్యక్రమములో గ్రామ సర్పంచ్ షేక్ మస్తాన్ వలి, వైసిపి నాదెండ్ల మండల అధ్యక్షులు గొంటు శ్రీనివాసరెడ్డి, యడ్లపాడు మండల మాజీ అధ్యక్షులు చల్లా యఘ్నేశ్వర రెడ్డి, బి వి రెడ్డి, షేక్ కరిముల్లా, ఆదిబాబు, కారచోల విజయభాస్కర రెడ్డి, శేషు రెడ్డి,మోహిద్దీన్ పాల్గొన్నారు.

తుపాను బాధిత రైతులను ఆదుకోండి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : జిల్లాలో మాండస్ తుపాను వల్ల నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. గుంటూరులోని జనసేన కార్యాలయంలో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖరీఫ్‌లో సాగు చేసిన వరి తుపానుకు తడిసిన, రంగు మారిన ధాన్యం కొనుగోలుచేయాలని డిమాండ్ చేశారు. నిత్యం పవన్‌కల్యాణ్‌ను విమర్శించే మంత్రులు, అధికారపార్టీ ఎమ్మెల్యేలు రైతులను పరామర్శకు ముందుకురాకపోవడం దారుణం అన్నారు. రైతు భరోసా సిబ్బంది కూడా వివరాలు నమోదు చేయడం లేదన్నారు. తక్షణం నష్టం అంచనాలు వేసి ఎకరాకు రూ.15 వేలు పరిహారం ఇవ్వాలని కోరారు.

గోదావరి, పెన్నా అనుసంధానానికి అనుమతివ్వండి

లోక్‌సభలో ఎంపి శ్రీకృష్ణదేవరాయులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గోదావరి, పెన్నా నదులను అనుసంధాన ప్రాజెక్ట్ దీర్ఘకాలికంగా పెండింగ్ లోనే ఉందని ఈ ప్రాజెక్టుకు వెంటనే అనుమతి ఇవ్వాలని నర్సరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయలు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం ఆయన లోక్‌సభలో మాట్లాడుతూ గోదావరి, పెన్నా నదులను అనుసంధానం ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ విభజన అశాస్త్రీయంగా జరిగిందని, 58శాతం జనాభా ఉన్న రాష్ట్రానికి కేవలం 45 ఆదాయమే మిగిలిపోయిందని.. లోటు ఉన్న రాష్ట్రానికి కేంద్రం హామీ మేరకు ప్రత్యేక హోదాను తప్పనిసరిగా నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

బహుమతి అందుకుంటున్న వసంత కుమార్

జాతీయస్థాయి పోటీలకు బొగ్గరం విద్యార్థి

ప్రజాశక్తి-ఈపూరు : రాష్ట్ర స్థాయిలో జరిగిన సోలో డ్రామా (ఏకపాత్రాభి నయం) పోటీల్లో బొగ్గరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి వసంత కుమార్ ప్రతిభ కనబరిచి మొదటి స్థానం సాధించి, జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు సిహెచ్ వీరప్పయ్య మంగళవారం తెలిపారు. వసంత కుమార్ ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ ప్రతాపరెడ్డి చేతుల మీదుగా బహుమతి పొందినట్లు గైడ్ టీచర్ జె శ్రీనివాసరావు తెలిపారు. వసంత కుమార్‌ను పలువురు అభినందించారు.

పెన్షన్ విడుదల చేయాలి

ఆలిండియా పెన్షనర్ల ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.నాగరాజు

ప్రజాశక్తి-గుంటూరు : రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు 13 వచ్చినా ఎక్కువ మందికి పెన్షన్లు జమ కాలేదని, ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారులు వెంటనే పునరాలోచన చేసి, పెన్షన్లు మజ చేయాలని ఆలిండియా రాష్ట్ర పెన్షనర్ల ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.నాగరాజు ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్రంలోని పెన్షనర్లు 80శాతం మందికి 1వ తేదీ పెన్షన్ రాకపోతే దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. అనారోగ్యం బారిన పడుతున్న వారికి మందులు కొనలేక తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. నెలకు కనీసం రూ.5 వేల నుండి రూ.8వేల వరకు మందులకు ఖర్చులు అవుతాయన్నారు. ఇక నిత్యావసరాలు, ఇంటి అద్దెలు, ఇతర ఖర్చులు భారంగా మారాయన్నారు. కావున ప్రభుత్వం ఇప్పటికైన పునరాలోచన చేసి ప్రతి నెల ఒకటవ తేదీన విడుదల చేయాలని కోరారు. పెన్షనర్స్ కూడా సామాన్య ప్రజలలో భాగమేనని గుర్తించి, పెన్షనర్లకు ఇవ్వాల్సిన డిఎ, పీ.ఆర్.సి బకాయిలు చెల్లించి వారికి ఆర్థిక భారం తగ్గించాలని కోరారు. ముఖ్యంగా డిసెంబర్ 17న పెన్షనర్స్ "డే" లోపు ఉద్యోగులకు, పెన్షనర్స్‌కు రావాల్సిన జీతాలు, పెన్షన్లు, డిసెంబర్ 25 క్రిస్టమస్‌లోపు డి.ఎ, పి.ఆర్.సి. బకాయిలు చెల్లించాలని కోరారు.

మహిళల్లో రక్తహీనత నివారణకు చర్యలు

సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై కలెక్టర్ సమీక్ష

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో రక్తహీనత ఉన్న మహిళలు, బాలికలను, గర్భిణులను, ఎత్తు, బరువు తక్కువుగా ఉన్న చిన్న పిల్లలను గుర్తించి వారికి పూర్తి స్థాయిలో పౌష్టికాహారం, అవసరమైన మందులు అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ తన చాంబర్‌లో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ బాలికలు, మహిళలలో రక్తహీనత, ఐదేళ్లలోపు పిల్లలు ఎత్తు, బరువు తక్కువగా ఉండడం, బడి మానివేసిన పిల్లలు, పాఠశాలల్లో టాయిలెట్స్ నిర్వహణ, విద్యుత్, మంచినీటి సౌకర్యాల అంశాలను బట్టి జిల్లా సుస్థిర అభివృద్ధి లక్ష్యాల ర్యాంకింగ్‌ను నిర్ణయిస్తున్నారన్నారు. కావున ఆయా అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటింటి సర్వేతో పాటు పాఠశాలల్లో, కళాశాలల్లో చదివే వారికి రక్త పరీక్షలు నిర్వహించి రక్తహీనత ఉన్న వారికి అవసరమైన మందులతో పాటు, పౌష్టికాహారం అందించి రక్తహీనత నివారించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. యువతులలో ముఖ్యంగా గర్భిణీలలో తీవ్ర రక్తహీనత ఉన్న వారిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన వైద్య సేవలు అందించాలన్నారు. ఐదేళ్లలోపు చిన్నారులందరికీ ప్రతి నెల అంగన్ వాడీకేంద్రాలలో సక్రమంగా ఎత్తు, బరువు వివరాలు నమోదు చేసి నిర్దేశించిన స్థాయిలో ఎత్తు, బరువు లేని వారికి వైయస్సార్ సంపూర్ణ పోషణ అందించాలన్నారు. పాఠశాలలో టాయిలెట్స్ నిర్వహణ, విద్యుత్, మంచినీటి సౌకర్యాలపై వచ్చిన ఫిర్యాదులను గురువారం సాయంత్రం నాటికి నూరు శాతం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమీక్షలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖాధికారి మనోరంజని, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సుమయఖాన్ పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ పవని ప్రియాంక

పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక కొత్తపేటలోని రావి సాంబయ్య మున్సిపల్ ఉన్నత పాఠశాల్లో మంగళవారం పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యశాల హ్యాపి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. హాస్పిటల్ అధినేత, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వి.పవని ప్రియాంక పాల్గొని విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ మాట్లాడుతూ పాఠశాల దశలో విద్యార్థులలో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించి, వారికి ఉచిత వైద్యసేవలందించటం అభినంద నీయమన్నారు. శిభిరం నిర్వహించేందుకు ముందుకు వచ్చిన హ్యాపి హాస్పిటల్ బృందాన్ని ఆమె అభినందించారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదానశీం, మండల విద్యాధికారి మేకల లక్ష్మినారాయణ, రెడ్ క్రాస్ కార్యదర్శి ఎం.భానుమతి, ఆసుపత్రి వైద్య బృందం పాల్గొన్నారు.

ఐడియల్ యూత్ రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి మంగళగిరి

విజయవాడ నగర పరిధిలో కుమ్మరిపాలెం ఈద్గా మైదానంలో వచ్చేనెల 28, 29 తేదీల్లో ఐడియల్ యూత్ మూవ్ మెంట్ రాష్ట్ర మహాసభలకు సంబంధించిన పోస్టరును మంగళవారం మంగళగిరి జమాతే ఇస్లామి హింద్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐవైఎం అధ్యక్షులు పి అహ్మద్ ఖాన్, కార్యదర్శి షేక్ జాకీర్ హుస్సేన్, అబ్దుల్ ఖయ్యూం, అబిత్ ఖాన్, జే ఐ హెచ్ ప్రతినిధులు ఎండి యూసుఫ్, అజీమ్, అబ్దుల్ రహీం తదితరులు పాల్గొన్నారు.

ఉపకారవేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి- పొన్నూరు రూరల్

2021, 22 సంవత్సరానికి ఇంటర్, ఆపై చదువులు చదివే కాపు సామాజిక వర్గానికి చెందిన పేద ప్రతిభవంతులైన విద్యార్థుల నుండి ఉపకార వేతనాల కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కాపు సేవా సమితి పొన్నూరు శాఖ అధ్యక్షులు చందు వెంకటేశ్వర్లు మంగళవారం తెలిపారు. పొన్నూరు పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న నాగార్జున టైప్ ఇన్స్‌ట్యూట్‌లలో, చేబ్రోలు శరణం సీతారామయ్య పతంజలి ఆరోగ్య కేంద్రం లోను దరఖాస్తులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈ నెల 31 తారీకు లోపు పైన తెలిపిన కార్యాలయాలలో అందజేయాలన్నారు. స్కాలర్‌షిప్ ల కొరకు ఎంపికైన విద్యార్థులకు ప్రముఖ పారిశ్రామికవేత్త తులసి సీతారామ చంద్ర ప్రభు చేతులమీదుగా అంది స్తారని తెలిపారు. కాపు సేవ సమితి నాయకులు ఏ శ్రీనివాసరావు, ఎన్ నాగమల్లేశ్వరరావు, కే. భావ న్నారాయణ, వి శ్రీధర్, పి సాంబశివరావులు పాల్గొన్నారు

ఏఎన్‌యుకు ఉత్తమ హరిత యూనివర్సిటీ ర్యాంకు

ప్రజాశక్తి- ఏఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ తన సత్తాను మరొకసారి చాటుకుంది. సోమవారం యూనివర్సిటీ ఆఫ్ ఇండోనేషియా జకార్తాలో విడుదల చేసిన హరిత యూనివర్సిటీ-2022 ర్యాంకుల్లో ఏఎన్‌యు ప్రపంచ యూనివర్సిటీల స్థాయిలో 246వ ర్యాంకు, దేశ స్థాయిలో 6వ ర్యాంకు సాధించగా ఏపిలో మొదటి ర్యాంకును కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. గత ఏడాది 291వ ర్యాంకు సాధించిన వర్సిటీ ఈ ఏడాది 246వ ర్యాంకు పొందిందన్నారు. మొత్తం 10వేల మార్కులకు 6కేటగిరిలో అంచనా వేసుకుని ర్యాంకులు కేటాయిస్తున్నారని ఏఎన్‌యుకు 7325 మార్కులు వచ్చాయన్నారు. ఈ ర్యాంకు పొందేందుకు వర్సిటీలో ఉన్న ప్రతీ ఒక్కరి కృషి ఉందన్నారు. వర్సిటీని హరితవనంగా ఉండటంతో పనిచేస్తున్న అందరిని అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. వర్సిటీ గడిచిన 5ఏళ్ళలో సాధించిన

నాగకిషోర్ ను అభినందిస్తున్న వీసి రాజశేఖర్

ర్యాంకులకంటే ఇప్పుడు వచ్చింది. ఉత్తమ ర్యాంకుగా పరిగణించవచ్చునని ర్యాంకుల విభాగం కోఆర్డినేటర్ డా .నాగకిషోర్ అన్నారు. ఈ సందర్భంగా నాగకిషోర్ ను వీసి అభినందించారు. అనంతరం కేక్ కట్ చేసి సంతోషాన్ని రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ, ప్రిన్సిపాల్స్ స్వరూపరాణి, శ్రీనివాసరెడ్డి, సిద్దయ్య, దూరవిద్య డైరెక్టర్ డా. నాగరాజు, ఓఎస్ డి ఆచార్య సునీత, ఆచార్య చెన్నారెడ్డి, ఆచార్య సంధ్యా కోల్, డా.సోమశేఖర్ తదితరులతో పంచుకున్నారు.

మోడల్ పరీక్షలు నిర్వహించడం అభినందనీయం

ప్రజాశక్తి -ఏఎన్‌యు

వర్సిటీ విద్యార్థులు వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే ప్రక్రియను సులభతరం చేసేందుకు స్కోప్ ఫౌండేషన్ మోడల్ పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని పలువురు విద్యార్థులు అభిప్రాయం వ్యక్తం చేశారు. వర్సిటీలోని వికాస భవన్లో భారత రాజ్యాంగంపై వివిధ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు మోడల్ పరీక్షను స్కోప్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ దేవరపల్లి కొండలరావు నిర్వహించారు. ఈ పోటీ పరీక్షలకు వివిధ విద్యాసంస్థలు ట్రైనింగ్ సంస్థల్లో నిష్ణాతులైన అధ్యాపకుల నుంచి ట్రైనర్స్ నుంచి ప్రశ్నాపత్రాలను రూపొందించినట్లు తెలిపారు. విద్యార్థులు మోడల్ పరీక్షలు నిర్వహించుకునే అవకాశం కల్పించిన వీసి ఆచార్య పి. రాజశేఖరుకు డి.కొండలరావు ధన్యవాదాలు తెలిపారు.

ప్రజల భాగస్వామ్యం కీలకం : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

నగర అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం కూడా కీలకమని నగర కమిషనర్ కీర్తి చేకూరి అన్నారు. మంగళవారం సిటిజన్ పర్స్ ప్షన్ సర్వే పై నగర ప్రజలకు అవగాహన కల్గించారు. కమిషనర్ మాట్లాడుతూ నగర అభివృద్ధి, మౌలిక వసతులు, ఇతర అంశాలపై కేంద్ర ప్రభుత్వం సిటిజన్ పర్స్‌ప్షన్ సర్వే చేపడుతుందన్నారు. మంచి ర్యాంక్ వస్తే నగరంలో పలు అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం నుండి ప్రత్యేకంగా నిధులు మంజూరు అయ్యే అవకాశం ఉందన్నారు. ఈ సర్వేలో దేశంలోని ప్రధాన నగరాలు పాల్గొంటున్నాయని, ఇప్పటికే జాతీయ స్థాయిలో 8, రాష్ట్ర స్థాయిలో మన గుంటూరు నగరం ద్వితీయ స్థానంలో ఉందని పేర్కొన్నారు. సర్వే కోసం ఆన్‌లైన్‌లో కూడా eo12022.orgలాగిన్ అయ్యి యుఎల్బి కోడ్ 802981 నమోదు చేసి పాల్గొనాలని తెలిపారు.

మొక్కలతోనే కాలుష్య రహిత సమాజం

ప్రజాశక్తి- మేడికొండూరు

కాలుష్య రహిత సమాజం మొక్కల పెంపకం తోనే సాధ్యమని ఎన్ఆర్ఐ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కోట శ్రీనివాసులు అన్నారు. మండలంలోని విషదల అడ్డ రోడ్డు వద్ద గల ఎన్ఆర్ఐ ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ డాక్టర్ కోట శ్రీనివాసు ప్రారంభించారు. మొక్కలు పెంచడం ప్రతి ఒక్కరూ ఒక అలవాటుగా చేసుకోవాలని అన్నారు. భూసారాన్ని, భూతాపాన్ని,వాయు కాలుష్యాన్ని నివారిం చడానికి ఉన్న ఏకైక మార్గం మొక్కలు పెంచడం అని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీహరి మాట్లాడుతూ చెట్లు నరకడం వలన వాతావరణంలో అసమతుల్యం ఏర్పడి అతివృష్టి లేదా అనావృష్టి ఏర్పడే అవకాశం ఉందని అన్నారు. కళాశాలలో మెగా రక్తదాన శిబిరం జరిగింది. ఈ కార్యక్రమాన్ని హెచ్‌డియఫ్‌సి బ్యాంక్ అధికారి వివిఎన్

మొక్కలు నాటుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ కోట శ్రీనివాసరావు

శ్రీధర్‌రావు, ఎం శ్రీధర్, ఎన్ రామచంద్రరావుల చేతుల మీదుగా ప్రారంభించారు. కళాశాలలో 99 మంది విద్యార్థులు రక్తాన్ని దానం చేయగా సేకరించిన రక్తం పాకెట్లను గుంటూరు నీడ్స్ బ్లడ్ బ్యాంకుకు అందజేశారు. ఏఓ సీతారామయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పులి రవికుమార్, వివిధ శాఖల అధిపతులు శ్రీరామ్, కోటేశ్వరరావు, కే శ్రీనివాసు, పలువురు అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

క్లాప్ అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి- తెనాలి

క్లీన్ ఆంధ్ర ప్రదేశ్ అవగాహన ర్యాలీ మున్సిపల్ అధికారులు మంగళవారం పట్టణంలో నిర్వహించారు. మున్సిపల్ ఆరోగ్యాధికారి డాక్టర్ కేహెచ్ నిర్మల ఆధ్వర్యంలో పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఇంటింటి చెత్తను కూడా క్రమ పద్ధతిలో ఆటోలకు అందించాలని చెప్పారు. వ్యాపార కూడళ్ళలో కూడా వ్యర్థాలను రోడ్లపై వేయకుండా డస్ట్ బిన్లు ఉపయోగించాలన్నారు. ర్యాలీలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ పి సుధాకర్, వార్డు శానిటరీ సెక్రటరీలు, నగర దీపికలు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలు అందజేస్తున్న ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక బోస్ రోడ్డులోని కాకుమాను శంకరుని ధర్మసత్రంలో మంగళవారం విద్యార్థులకు ఉపకార వేతనాలు, వృద్దులకు దుప్పట్ల పంపిణీ నిర్వహించారు. కాకుమాను శంకరుని 106 వర్ధంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పాల్గొన్నారు. ధర్మసత్రం వ్యవస్థాపక కుటుంబ సభ్యులు కాకుమాను శరత్ స్కాలర్‌షిప్‌ల పంపిణీ, దుప్పట్ల పంపిణీని పరిశీలించారు. ఈ సంరద్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్రం సేవలను అభినందించారు. వ్యవస్థాపకుల ఆశయ సాధనలో కుటుంబ సభ్యులు చేస్తున్న కృషిని ప్రశంసించారు. కార్యక్రమంలో ఈఓ, సత్రం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మైనార్టీ నాయకులు సులేమాన్ భాషా మృతి

ప్రజాశక్తి-తాడేపల్లి

వైసీపీ సీనియర్ మైనార్టీ నాయకులు షేక్ సులేమాన్ భాషా (85) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. సులేమాన్ భాషా భౌతికాయాన్ని వైసీపీ నియోజకవర్గ నాయకులు దొంతిరెడ్డి వేమారెడ్డి సందర్శించి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

నీట మునిగిన పైరులు పరిశీలిస్తున్న ఎంఏఓ సుధారాణి

సబ్సిడీలో విత్తనాలు అందించేందుకు కృషి చేస్తా

ప్రజాశక్తి -పెదనందిపాడు రూరల్

ఇటీవల కురిసిన అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను మండల వ్యవసాయ అధికారిని బి సుధారాణి మంగళవారం పరిశీలించారు. మండలంలోని అన్నపర్రు, వరగాని గ్రామాలలో నీట మునిగిన శనగ, మొక్కజొన్న పంటలను పరిశీలించి పంట నష్టం అంచనాను జిల్లా అధికారులకు తెలియజేస్తామని తెలిపారు. నెల రోజులు లోపు పైరు నష్టపోయిన శనగ, మొక్కజొన్న పంటల విత్తనాలను సబ్సిడీ మీద అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వరగాని రైతు భరోసా కేంద్రం అధికారిని షాలిని , రైతు సోదరులు పాల్గొన్నారు.

బాలోత్సవంలో భళా బాలలు

ఉత్సాహంగా నైపుణ్యాల ప్రదర్శన - చిన్నారుల కేరింతలతో కెఎల్‌యులో పండగ వాతావరణం

నృత్య ప్రదర్శన

లఘునాటిక

బుల్లి భరతమాత

సైన్స్ నమూనా

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు మంగళగిరి - తాడేపల్లి బాలోత్సవం కమిటీ వడ్డేశ్వరంలోని కెఎల్ యూనివర్సిటీలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పిల్లలు తమ నైపుణ్య ప్రదర్శనలో ఉత్సాహంగా బిజీ అయిపోయారు.. చుట్టుపక్కల ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులతో వర్సిటీ ప్రాంగణమంతా సందడి వాతావారణం నెలకొంది. ఉదయం 11 గంటలకు సూపర్ స్టార్ కృష్ణ వేదికపై నిర్వహించిన ప్రారంభ సభకు భాలోత్సవం అధ్యక్షులు వి.వి.ప్రసాద్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు, గౌరవ అతిథిగా కెఎల్ విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ మాట్లాడారు.

తాడేపల్లి, కుంచనపల్లి, వడ్డేశ్వరం, మంగళగిరి, ఆత్మకూరు, నిడమర్రు, పెదవడ్లపూడి, మెల్లంపూడి, కాజా తదితర గ్రామాల నుండి వందలాదిగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు తరలివచ్చారు. 40 అంశాల్లో తమ ప్రతిభను చూపేందుకు పోటీపడ్డారు. ఆటపాటలు, నృత్యం, లఘు నాటికలు, మట్టి బొమ్మల తయారీ, కోలాటం, సైన్స్ నమూనాలు తదితర అంశాల్లో చిన్నారుల ప్రదర్శనలతో వర్సిటీ ప్రాంగణం శోభను సంతరించుకుంది.

యూనివర్సిటీలోని రెండు ఆడిటోరియాల్లో పోటీలు నిర్వహించగా పాల్గొనేందుకు విద్యార్థులు ఉదయం 9 గంటల నుండే రావడం మొదలైంది. రిజిస్ట్రేషన్ నుండి ప్రదర్శన, బహుమతుల పంపిణీ వరకూ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లూ చేశారు. తమ పిల్లల నైపుణ్యాలను చూసేందుకు వీక్షకులతోపాటు తల్లిదండ్రులూ ఆసక్తిగా ఎదురు చూశారు.

ప్రాంగణంలో చిన్నారుల కోలాహలం, హాల్‌లో వీక్షకులు

మట్టితో బొమ్మల తయారీ

బహుమతి ప్రదానోత్సవం

నృత్య ప్రదర్శన కోసం..

వర్సిటీలో తొలిసారిగా అడుగుపెట్టిన గ్రామీణ ప్రాంత విద్యార్థులు నూతన అనుభూతిని పొందారు.

ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వివిధ రకాల వేషధారణలు, రంగురంగుల దుస్తుల్లో బాలులు చూడముచ్చటగా సందడి చేశారు. మట్టి బొమ్మలు తయారీ, కోలాటం ఆకట్టుకున్నాయి. విద్యుత్ ఉత్పత్తి విధానం, కాలుష్య ప్రమాదం తదితర సైన్స్ ప్రయోగాలు అబ్బురపరిచాయి. జానపద నత్యాలు ఉర్రూతలూగించగా, దేశభక్తి గేయాలు వీక్షకులను కట్టిపడేశాయి. లఘు నాటికలు, వ్యాసరచన పోటీలు చిన్నారుల్లోని సామర్థ్యాన్ని వెలికి తీసింది. ఫాన్సీడ్రెస్ పోటీల్లో పట్టలేని ఉత్సాహంతో చిన్నారులు ఉరకలేశారు.

కార్యక్రమంలో బాలోత్సవ రాష్ట్ర సమన్వయ కన్వీనర్ పిన్నమనేని మురళీకృష్ణ, మంగళగిరి - తాడేపల్లి బాలోత్సవం ప్రధాన కార్యదర్శి కెఎల్ విశ్వవిద్యాలయం ప్రొ.వైస్ చాన్సలర్ డాక్టర్ ఎన్.వెంకటరామ్, అధ్యాపకులు ప్రొఫెసర్ కె.శ్రీపతిరాయ్, కోశాధికారి గాదె సుబ్బారెడ్డి, ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుమార్, నాయకులు గాదె సుబ్బారెడ్డి, విశ్రాంత సైనికులు గోపాళం సాంబశివరావు, ప్రముఖ పిల్లల వైద్యులు సాయిప్రసాద్, నన్నపనేని నాగేశ్వరరావు, మంగళగిరి రోటరీ క్లబ్ అధ్యక్షులు టి.సతీష్, వాసిరెడ్డి రమేష్, తాడేపల్లి ఫుడ్ ఫుజన్ లక్ష్మి, రాజశేఖర్, అనిశెట్టి సుధాకర్, కెఎల్‌యు సిబ్బంది, స్వేచ్ఛ వాలంటీర్లు పాల్గొన్నారు.

ఆర్‌విఆర్‌కు అండ్ జెసికి స్టేట్ లెవల్ అవార్డు

ప్రజాశక్తి-గుంటూరు

అవార్డు, ప్రశంసా పత్రంతో కళాశాల సెక్రెటరీ, ప్రిన్సిపాల్ తదితరులు

ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజీకి ప్రతిష్టాత్మక స్టేట్ లెవల్ బెస్ట్ ఇంజినీరింగ్ కాలేజి అవార్డు లభించటం గర్వకారణమని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ప్రతి ఏటా దేశంలో అన్ని కళాశాలలోని అన్ని విభాగాల సామర్థ్యాలు పరిశీలించి, రాష్ట్రాల వారీగా అవార్డులు ప్రకటిస్తారని, అందులో భాగంగా 2021 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవల్ బెస్ట్ ఇంజినీరింగ్ కాలేజి అవార్డు తమ కళాశాలకు అందచేశారని తెలిపారు. అవార్డును, ప్రశంసాపత్రాన్ని కళాశాల యాజమాన్యం మంగళవారం అందుకున్న సందర్భంగా కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ మాట్లాడుతూ అత్యున్నత విద్యా ప్రమాణాలే సాంకేతిక విద్యలో కళాశాలను అగ్రగామిగా నిలిపాయన్నారు. గడిచిన 37 ఏళ్లుగా ఎప్పటికప్పుడు మారుతున్న టెక్నాలజీని, ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న ఉద్యోగ తీరుతెన్నులను దృష్టిలో పెట్టుకుని తమ కళాశాలలో నూతన కోర్సులు అందుబాటులోకి తేవటంతోపాటు, వాటికి అనుగుణంగా అధ్యాపకులు తర్ఫీదు ఇస్తున్నామని చెప్పారు. విద్యార్థులకు విద్యతోపాటు, జీవన, సమాచార నైపుణ్యాలను అందించటంలో తమ కళాశాల ఎప్పుడూ ముందుందని కళాశాల ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్ డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.


చేనేత కార్మికులతో కేంద్ర డైరెక్టరేట్ కమిషనర్, హ్యాండి క్రాఫ్ట్స్ అడిషనల్ డైరెక్టర్ అపర్ణ తదితరులు

జాతీయ స్థాయికి కొత్తూరు చేనేత వస్త్రాలు

ప్రజాశక్తి - మాచర్ల

పల్నాడు ప్రాంతంలోని కొత్తూరులో టై అండ్ డై పద్ధతిలో చేనేత కార్మికులు చేస్తున్న వస్త్రాలు ఎంతో నాణ్యమైనవని, కేంద్ర డైరెక్టరేట్ కమిషనర్, హ్యాండి క్రాఫ్ట్స్ అడిషనల్ డైరెక్టర్ అపర్ణ అన్నారు. కొత్తూరు వీవర్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చేనేత మగ్గాలను కేంద్ర బృందం మంగళవారం పరిశీలించింది. ఈ సందర్భంగా అడిషనల్ డైరెక్టర్ అపర్ణ మాట్లాడుతూ కొత్తూరులో టై అండ్ డై అభివృద్ధికి అనేక అవకాశాలు ఉన్నాయని, కేంద్ర హస్త కళల రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఒక బృందం మూణ్ణెల్లుగా ఇక్కడ పరిశీలిస్తోందని చెప్పారు. రాష్ట్రం విడిపోయిన నేపథ్యంలో ఆంధ్ర ప్రాంతానికి చెందిన కొత్తూరు ప్రాంతమే టై అండ్ డైకు కేంద్రమన్నారు. ఈ పరిశ్రమను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. షేడ్ డైరెక్టర్ సుధీర్‌కుమార్ మాట్లాడుతూ కళ ఎన్నటికి చనిపోదని, రూపం మార్చుకుంటుందని అన్నారు. ఏ కళైనా కొత్తదనం ఉంటేనే ప్రజాదరణ పొందుతుందని, ఆ దిశగా చేనత కార్మికులు ప్రయత్నించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ హస్త కళాకారుల గుర్తింపు కార్డులను ఇస్తోందని, తదుపరి దశలో సిల్క్ దారాలు, ముడి వస్తువులను నేరుగా బెంగుళూరు నుండి తెప్పించి అనంతరం తయారైన వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తామని బృంద సభ్యులు వివరించారు. జాతీయ స్థాయిలో ప్రదర్శనల ద్వారా కొత్తూరు బ్రాండ్ పరిచయం చేస్తామన్నారు. ఇదిలా ఉండగా కార్మికులతో బృందం సమావేశమైన నేపథ్యంలో పలు సమస్యలను కార్మికులు ప్రస్తావించారు. కార్యక్రమంలో ప్రమోషనల్ అధికారి సువర్చల, స్కిల్ ట్రైనర్ బి.అనిల్‌కుమార్, ఎల్‌డిసి డి.సుధీప్, మల్టి టాస్కింగ్ సిబ్బంది షేక్ మహబూబ్, హస్త కళాకారులు ఎ.నాసరయ్య, బి.నాసరయ్య, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

చట్టాలపై న్యాయసేవాధికార సంస్థ అవగాహన

ప్రజాశక్తి-గుంటూరు లీగల్



మాట్లాడుతున్న రత్నకుమార్

బిచ్చగాళ్ల నియంత్రణ చట్టం, భ్రూణ హత్యల నియంత్రణ చట్టం(పిసిపిఎన్‌డిటి) చట్టాలపై జిల్లా న్యాయవాధికార సంస్థ ఆధ్వర్యంలో సంస్థ భవనంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా న్యాయవాసేధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.రత్నకుమార్ మాట్లాడుతూ చిన్నారులను బిక్షగాళ్లుగా చేసి, వారితో బిక్షాటన చేయిస్తున్న వారిని చట్టం ప్రకారం శిక్షించవచ్చన్నారు. బిక్షాటన చేస్తున్న చిన్నారుల్ని గుర్తించి, పాఠశాలల్లో చేర్పించాల్సిన బాధ్యత సంబంధిత శాఖలపై ఉంటుందన్నారు. పిసిపిఎన్‌డిటి యాక్ట్ ప్రకారం గర్భిణులకు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించటం, భ్రూణ హత్యలు తీవ్ర నేరమని వివరించారు. గర్భిణుల పట్ల అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు, ఎఎన్‌ఎంలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్యానల్ లాయరు కట్టా కాళిదాసు, సిడబ్ల్యూసి సభ్యులు, అంగన్‌వాడీలు, ఆశాలు, ఎఎన్‌ఎంలు పాల్గొన్నారు.

కిట్స్‌లో 174 మంది రక్తదానం

ప్రజాశక్తి-గుంటూరు

రక్తదాతకు సర్టిఫికెట్, పళ్ల రసం ఇస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు

కిట్స్ ఇంజినీరింగ్ కాలేజీలో ఎన్‌ఎస్‌ఎస్ విభాగం, నీడ్స్ బ్లడ్ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సహకారంతో మంగళవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని కళాశాల ఛైర్మన్ కోయి సుబ్బారావు, సెక్రెటరీ కోయి శేఖర్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, డైరెక్టర్ హరిబాబు ప్రారంభించారు. 174 మంది విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారని ప్రిన్సిపాల్ తెలిపారు. కళాశాల ఛైర్మన్ కోయి సుబ్బారావు మాట్లాడుతూ కిట్స్ విద్యార్థులు సామాజిక కార్యక్రమాల్లో ముందుంటారని అన్నారు. రక్తదానం చేసిన విద్యార్థులను కళాశాల సెక్రెటరీ కోయి శేఖర్ అభినందించారు. కార్యక్రమంలో హెచ్‌డిఎఫ్‌సి క్లస్టర్ హెడ్ ఏఎన్ శ్రీధర్, మేనేజర్ ఎన్.రామచంద్రరావు, వివిధ విభాగాల అధిపతులు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ చంద్రారెడ్డి పాల్గొన్నారు.